తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
మెదక్ - మహబూబ్‌నగర్
సంగారెడ్డి | సిద్దిపేట
జోగులాంబ గద్వాల
వనపర్తి | నారాయణపేట
నాగర్ కర్నూల్
ఆదివారం
22 మార్చి 2026
పేజీలు : 12
Follow :






# భక్తి శ్రద్ధలతో రంజాన్



రంజాన్ పండుగను ముస్లీం సోదరులు భక్తి శ్రద్దలతో ఘనంగా నిర్వంచారు. ఈద్ పర్వదినాన్ని పురస్కరించుకుని ముస్లిం సోదరులు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు.

గద్వాల నడిగడ్డ, మార్చి 21 (జనం సాక్షి) : రంజాన్ పండుగ శాంతి, సామరస్యాలకు ప్రతీకగా నిలుస్తుందని, అన్ని వర్గాల ప్రజలు కలిసిమెలిసి జీవించడానికి దోహదపడుతుందని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు. ఈద్ పర్వదినాన్ని పురస్కరించుకుని గద్వాల ఈద్గా వద్ద శనివారం ఉదయం జరిగిన ప్రార్థన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ గద్వాల శాసనసభ్యులు బండ్ల కృష్ణమోహన్ రెడ్డితో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ రంజాన్ పరస్పర గౌరవం, సేవాభావాన్ని, దాన గుణాన్ని పెంపొందించే పవిత్ర మాసమని తెలిపారు. మిగతా లోపలి పేజీల్లో





## హనుమాన్ దేవాలయం పునర్నిర్మాణం



రేవల్లి, మార్చ్ 21(జనంసాక్షి) రేవల్లి మండలంలోని తల్పునూర్ గ్రామంలో శిథిలావస్థకు చేరుకున్న శ్రీ శ్రీ శ్రీ ఆంజనేయస్వామి దేవాలయాన్ని గ్రామస్తులు చందాలు వేసుకొని పునర్నిర్మాణం చేసుకోవాలని నిర్ణయించుకున్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా శనివారం ప్రజలు అందరి సమక్షంలో గణేష్ హోమం నిర్వహించి దేవాలయ పునర్నిర్మాణ కార్యక్రమాన్ని మొదలుపెట్టారు. దేవాలయంలో గల పాత ఆంజనేయ స్వామి విగ్రహాన్ని గోమాత ద్వారా ఉద్వాసన చేసి తొలగించారు. విజయదశమి వరకు దేవాలయ నిర్మాణం పూర్తి చేస్తామని గ్రామస్తులు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామంలోని పెద్దలు, యువకులు, మహిళలు ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారు.

## బడ్జెట్లో సంగారెడ్డి జిల్లాకు మొండి చెయ్యి : సీపీఎం



సంగారెడ్డి టౌన్ మార్చి 21 (జనం సాక్షి) తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నేడు ప్రవేశపెట్టిన బడ్జెట్ పూర్తిగా అంకెల గారడిగా ఉంది. ఈ బడ్జెట్ సంగారెడ్డి జిల్లా ప్రజలను తీవ్ర నిరాశకు గురిచేసింది. సంక్షేమ రంగానికి తూట్లు పొడిచి ఆరు గ్యారెంటీ ల అమలును పూర్తిగా గాలికి వదిలేసారు. రాష్ట్ర ఆదాయ ంలో ప్రధానమైన వాటాగా జిల్లా ఉన్నప్పటికీ విద్య, వైద్యం, రవాణా వంటి సౌకర్యాల్లో నేటి కీ వెనుకంజలో ఉంది. జిల్లాకు గుండె కాయలాంటి సింగూరు అభివృద్ధికి కేవలం 44.88 కోట్ల రూపాయలు మాత్రమే మం జూరీ చేశారు. సంగమేశ్వర బసవేశ్వర, నారి ంజ ప్రాజెక్టులకు అభివృద్ధికి నిధులు కేటా యించలేదు. పారిశ్రామిక ప్రాంతంగా పేరొందిన ఇక్కడి కార్మికులకు 100 పడకల ఈఎస్ఐ హాస్పిటల్గా ఆధునికరించాలన్నారు.

## ముస్లిం సోదరులకు ఎమ్మెల్యే శుభాకాంక్షలు

సంగారెడ్డి టౌన్ మార్చి 21 (జనం సాక్షి) రంజాన్ పండుగ సందర్భంగా సంగారెడ్డి పట్టణంలో ముస్లిం సోదరుల ఇంటికి సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్ స్వ యంగా వెళ్లి వారిని మర్యాదపూర్వకంగా పల కరించి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ రంజాన్ పండుగ త్యాగం, సహనం, దానధర్మాల గొప్పతనాన్ని ప్రతిబింబిస్తుందని తెలిపారు. అన్ని వర్గాల ప్రజలు సుఖశాంతులతో జీవించాలని ఆకాంక్షించారు. ముస్లిం మత పెద్దలు ఎమ్మెల్యే గారిని కండువా, హిజాబ్ తో ఘనంగా సత్కరించి అభినందనలు తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే స్థానికులతో ఆప్యా యంగా ముచ్చటించారు. మాజీ సీడీసీ చైర్మన్ కాసాల బుచ్చిరెడ్డి, పట్టణ అధ్యక్షులు ఆర్ .వెంకటేశ్వర్లు, చింత సాయినాథ్ ,గోవర్ధన్ నాయక్, శ్రీధర్ రెడ్డి ,నాగేష్ , స్థానిక ప్రజాప్రతినిధులు, ముస్లిం సోదరులు, యువకులు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.





## ముగిసిన క్రికెట్ టోర్నమెంట్

ఎర్రవల్లి, మార్చి 21(జనం సాక్షి,): ఎర్రవల్లి మండలం సాసనుల్ గ్రామంలో ఉగాది పర్వదినం సందర్భంగా మూడు రోజులపాటు నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్ ముగిసింది. ఫ్రెండ్స్ 11 జట్టు మొదటి బహుమతి రూ.20,000, రెండవ బహుమతి సితార వారియర్స్ రూ.15,000 సాధించగా వారికి బహుమతులు అందించారు. మొత్తం 5జట్లు పాల్గొన్నాయి. ఈ కార్యక్రమంలో సర్పంచ్ రేణుక బిసన్న,మాజీ సర్పంచ్ జయరామయ్య,శ్రీధర్, బాబురెడ్డి,విజయ భాస్కర్,బోయ పెద్ద లక్ష్మీ నాయుడు,మన్నే కృష్ణ,చాకలి పెద్ద నర్సింహులు ,హరిజన దుబ్బన్న తదితరులు పాల్గొన్నారు.

## బూడిదిపాడులో గాలికుంటు టీకాలు



మల్దకల్ మార్చి 21(జనంసాక్షి)మండలంలో పశువులలో గాలికుంటు వ్యాధి నివారణ టీకాల కార్యక్రమంబూడిదిపాడు గ్రామంలో శనివారంఉచిత గాలికుంటు వ్యాధి నివారణ టీకాల వేశారు.ఈ శిబిరం సర్పంచ్ టి కృష్ణారెడ్డి ప్రారంభించారు. పాల్వాయిపశు వైద్య అధికారిని డాక్టర్ఉష మాట్లాడుతూ గాలికుంటూ వ్యాధి వచ్చిన పశువుల నోటిలో,గిట్టల మధ్యలో పుండ్లు కావటం చోంగ కారటం,పశువు మేత తినకపోవటం,జ్వరం ఉండటం వంటి లక్షణాలు కనిపిస్తాయని, గాలి కుంటూ వ్యాధి రాకుండా ముందుగానే టీకాలు వేయించుకోవాలని రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో 41 గోజాతి పశువులకు 2 గేదెలకు గాలి కుంటూ వ్యాధి నివారణ టీకాలు జరిగింది.సర్పంచ్ కృష్ణారెడ్డిమాట్లాడుతూ పశుపోషకులు తమ పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేయించాలని అన్నారు. రోగాల బారినుంచి తమ పశువులను రక్షించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో పశు పోషకులు,పశు వైద్య సిబ్బంది మధు పాల్గొన్నారు.

## ప్రతి నెల పౌరహక్కుల దినోత్సవం నిర్వహించాలి

– కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి డి. రాధాకృష్ణ

వీపనగండ్ల మార్చి 22 (జనం సాక్షి )
వీపనగండ్ల మండల నూతన ఎస్ఐ నరేష్ కుమార్ ను శనివారం కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం ఆధ్వర్యంలో మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి కేవీపీస్ డైరీని అందజేశారు. ఈ సందర్భంగా కేవీపీస్ జిల్లా ప్రధాన కార్యదర్శి రాధాకృష్ణ మాట్లాడుతూ కేవీపీస్ సంఘం బడుగు బలహీన వర్గాల హక్కుల కోసం,పౌరులపై జరిగే వివక్షపై పోరాటాలు కొనసాగిస్తుందని అన్నారు.మండలం లో ప్రతి నెల పౌరహక్కుల దినోత్సవం నిర్వహించి ఎస్సీ, ఎస్టీ,బడుగు బలహీన వర్గాలను చైతన్యం చేసి,పౌరుల హక్కులను రక్షించే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు.బడుగు బలహీన వర్గాల పై జరుగు తున్న దాడులను అరికట్టాలని, ఎవరైనా దౌర్జన్యంగా బడుగు బలహీన వర్గాల పై దాడులకు పాల్పడితే చట్ట పరంగా చర్యలు తీసుకొని శిక్షించాలని కోరారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్ష కార్యదర్శులు శరత్,మురళీ, యుటిఎఫ్ నాయకులు రాముడు,గంగన్న,కేవీపీస్ నాయకులు రామకృష్ణ,రంజిత్, మౌలాలి, వర్మ,దీపాంకర్,వికాస్,భరత్ సిఐటియు నాయకులు రామన్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.




# ప్రపంచంలోలోనే రిజర్వాయర్ లేకుండా ఉన్న లిఫ్ట్ తుమ్మిళ్ల

గద్వాల జిల్లా మాజీ అధ్యక్షులు .
ఎస్.రామచంద్రారెడ్డి

అయిజ జనం సాక్షి : ఈ సారి బడ్జెట్ లో కూడా తుమ్మిళ్ల కు మొండి చేయి. ప్రాజెక్టు లేదు,జూరాల పాకాల ప్రాజెక్టు కు గత పుస్కర కాలం 12 సంవత్సరాలనుండి నిధులు బీజేపీ జోగులాంబ గద్వాల జిల్లా మాజీ అధ్యక్షులు . ఎస్.రామచంద్రారెడ్డి అన్నారు. అయిజలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్ర బడ్జెట్‌లో అలంపూర్ నియోజకవర్గంలో ఉన్న తుమ్మిళ్ల అనుసంధానం ఐన మల్లమ్మ కుంట రిజర్వాయర్ పేరు ప్రస్తావన లేదు నిధులు లేవని ఇప్పటికి రైతులు గత 8 సంవత్సరాలనుండి కేవలం తుంగభద్ర నదిలో నీరు ఉంటే నే లిఫ్ట్ ద్వారా వస్తున్నాయి అని పంట చివరి దశలో ఉన్నపుడు నది ఎండి పోయి ప ంటలకు నీరు రాక పలు మార్లు ఎండి పోవడం జరిగిందన్నారు. దేశంలోనే కాదు ప్రపంచంలో లో ఎక్కడ బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ లేకుండా లిఫ్ట్ లు లేవని అన్నారు. అదేవిదంగా రాష్ట్ర లో జూరాల -పాకాల ప్రాజెక్టు లేనే లేదు అని కాని గత 12 సంవత్సరాలనుండి నిధులు ఇస్తున్నారు.
ఆ డబ్బులు ఎక్కడకు పోతున్నాయి అని అడిగారు. వెంటనే తుమ్మిళ్ల ప్రాజెక్టు కు



పూర్తిస్థాయి నిధులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమం లో బీజేపీ ఎస్ సి మోర్చా కార్యవర్గ సభ్యులు మాదన్న, నాయకులు లక్ష్మణ్ గౌడ్, నర్సింహా, రాజశేఖర్,భీమన్న, శ్రీకాంత్, వర్మ చారి తదితరులు పాల్గొన్నారు.

# ఏళ్ల నాటి సొంతింటి కల నెరవేరింది

### మా కల నెరవేర్చిన కాంగ్రెస్ ప్రభుత్వానికి ధన్యవాదాలు

### ఇందిరమ్మ ఇంటి లబ్ధిదారులకు నూతన వస్త్రాలు అందించి అభినందించిన వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి

వనపర్తి బ్యూరో మార్చ్ 21 జనం సాక్షి



ఎన్నో ఏళ్లుగా సొంత ఇంటి నిర్మాణం కోసం కలలుగన్న ,మా కుటుంబానికి నేడు కాంగ్రెస్ ప్రభుత్వంలో ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయించి, మాకు ఓ సొంత గూడును ఏర్పాటు చేసుకునేందుకు 5 లక్షల రూపాయలు మంజూరు చేసిన, కాంగ్రెస్ ప్రభుత్వ పెద్దలు ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి,వనపర్తి నిరుపేదల ఆశాజ్యోతి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి కి ప్రత్యేక కృతజ్ఞతలు అంటూ ఇందిరమ్మ ఇంటి లబ్ధిదారులు తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు. శనివారం వనపర్తి పట్టణం 15వ వార్డు కు చెందిన దీపిక ఉపేందర్ ,వనపర్తి పట్టణం 21వ వార్డు మేఘ్య తాండకు చెందిన దన్ సింగ్, చిట్టెమ్మ, నిర్మించుకున్న నూతన ఇందిరమ్మ, ఇంటిగృహప్రవేశానికి వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి హాజరై దంపతులకు నూతన వస్త్రాలు అందించి అభినందించారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు మాట్లాడుతూ ఎన్నో సంవత్సరాలుగా సొంత ఇంటి నిర్మాణం కోసం కలలుగన్నామని అయినా తమ ఆర్థిక స్తోమత సరిగా లేక అద్దె ఇళ్లల్లో ఉంటూ చాలీచాలని జీవనం గడిపామని, ఇక సొంత ఇంటి కల నెరవేరదు అనుకుని నిరాశ చెందిన మాకు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయించి, రూ.5 లక్షల రూపాయలు అందజేసిందని, ఇలాంటి ప్రభుత్వం పదికాలాలపాటు చల్లగా ఉండాలని, ఆయా కుటుంబ సభ్యులు వారి మనోభావాలను వ్యక్తం చేశారు.వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి,ఎల్లప్పుడు నిరుపేదల గురించి ఆలోచించే వ్యక్తి అని ఆయన సహకారంతోనే ఇంటి నిర్మాణం వేగవంతంగా పూర్తి చేసుకున్నామని వారు పేర్కొన్నారు.ఈ సందర్భంగా వారు ఎమ్మెల్యే కి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వనపర్తి మున్సిపల్ వైస్ చైర్మన్ మధుసూదన్ గౌడ్, స్థానిక కౌన్సిలర్లు సౌమ్య రాఘవేంద్ర, ధనలక్ష్మి, మార్కెట్ యార్డ్ డైరెక్టర్ సురేష్, వనపర్తి మండలం మాజీ ఎంపీపీ కిచ్చారెడ్డి, ఖిల్లా ఘణపురం మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు సాయి కిరణ్ రెడ్డి, పట్టణ కౌన్సిలర్లు మాజీ కౌన్సిలర్లు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## నడిగడ్డ జిల్లా భూములకు సాగునీరును అందించాలి



-రౌండ్ టేబుల్ -సమావేశంలో వక్తల డిమాండ్

గద్వాల నడిగడ్డ,మార్చి 21 (జనం సాక్షి);
జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోనీ తెలంగాణ జనసభ కార్యాలయంలో శని వారం రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా రౌండ్ టేబుల్ సమావేశంలో వక్తలు మాట్లాడుతూ నడిగడ్డ జిల్లా భూములకు సాగునీరు అందించాలని, గట్టు ఎత్తిపోతలకు పథకానికి సరిపడాని నిధులు కేటాయించి ఖరీఫ్ కు సాగునీరు అందిం చాలని, జోగులాంబ గద్వాల జిల్లాలో ఉన్న నడిగడ్డ ప్రాంతంకి ఒకవైపు తుంగభద్ర మరోవైపు కృష్ణా నదులు మధ్యన ఉన్న ప్రాంతం కానీ ఇది జిల్లాలో భూములకు సాగునీరు లేక నడిగడ్డ ప్రాంత రైతులు కరు వు కాటకాలకు బలివుతున్నారని, స్వతంత్రం సిద్ధించి దాదాపు 78 సంవత్సరం లాగుతున్న జిల్లాలో ఆర్డీఎస్, జూరాల ప్రాజెక్టులు ఉన్న ఇక్కడ భూములు సాగునీరు లేక అల్లాడు తున్నాయని, సాగునీరు లేకపోవడంతో నడిగడ్డ ప్రాంత ప్రజలు తట్ట, బుట్టలు తీసుకొని వలసలు వెళుతున్నారని, గట్టు ఎత్తిపోతల పథకానికి సరైన నిధులు కేటాయించి వచ్చే ఖరీఫ్ కల్లా సాగునీరు అందించాలని రౌండ్ టేబుల్ సమావేశంలో వక్తలు అన్నారు. ఈ సమావేశంలో తెలంగాణ రైతాంగ సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జి గోపాల్, టిపిఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు శంకర ప్రభాకర్, పౌరహక్కుల సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు ఎండి సుభాన్, ఐ ఎఫ్ టి యు జమ్మిచెడు కార్తీక్, బహుజన రాజ్యసమితి వినోద్ కుమార్,జై భీమ్ ఆర్మీ వర్షిత్, మునుస్వామి తదితరులు పాల్గొన్నారు.

## ఎంపి ఆదేశాల మేరకు నర్వలో సిసి రోడ్లు ప్రారంభం



నర్వ మార్చి 21(జనంసాక్షి):-
నర్వ మండల కేంద్రంలో ఏంపి అరుణ ఆదేశాలతో ఎన్ఆర్ఈజీఎస్ ద్వారా మంజూరైన సీసీ రోడ్ల భూమి పూజ కార్యక్రమంలొ రాష్ట్ర బీజేపీ పార్టీ కార్యవర్గ సభ్యులు బంగ్ల లక్ష్మీకాంత్ రెడ్డి పాల్గొన్నారు. ఎంపీ కృషితో నర్వ గ్రామానికి మంజూరైన సీసీ రోడ్డుకు గ్రామంలో నూతనంగా ఎన్నికైన 10,వ11,వ వార్డు మెంబర్లు లక్ష్మి శ్రీనివాస్ పల్లె భాగ్యమ్మ రాంరెడ్డి పూజ కార్యక్రమం నిర్వహించారు.
అనంతరం లక్ష్మీకాంత్ రెడ్డి మాట్లాడుతూ నర్వ మండలం లోని నర్వ, లంకల్, యాంకీ,ఎల్లంపల్లి, లక్కరదొడ్డి, ఉండేకొద్ గ్రామాలకు 30 లక్షల ఎంజి ఎన్ఆర్ఇజిఎస్ నిధులను మంజూరి చేయించిన అరుణమ్మకు కృతజ్ఞతలు తెలిపారు.విలైనత తక్కువ సమయంలొ పనులు పూర్తి చేయాలనీ కార్యకర్తలకు సూచించారు.
ఈ కార్యక్రమంలో మండల బీజేపీ పార్టీ అధ్యక్షుడు అజిత్ రెడ్డి వివిధ గ్రామాల సర్పంచులు, ఉపసర్పంచులు,వార్డు సభ్యులు,సంధ్యా ఆంజనేయులు,టిపిసి మెంబర్ నీరజ్ జిల్లా కౌన్సిల్ మెంబర్లు లలితమ్మ,పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# భక్తి శ్రద్ధలతో రంజాన్



హిందువులు, ముస్లింలు సహా అన్ని మతాల ప్రజలు కలిసి మెలిసి సఖ్యతతో జీవించాలని, సమాజంలో ఐక్యత, సామరస్యాన్ని కాపాడాలని కలెక్టర్ సూచించారు. రాబోయే రోజుల్లో కూడా ఇదే ఐక్యతను కొనసాగిస్తూ జిల్లా అభివృద్ధికి అందరూ సహకరించాలని కోరారు. ఈ సందర్భంగా ప్రజలకు రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ ను, ఎమ్మెల్యే కృష్ణమోహన్ రెడ్డిను పలువురు ముస్లింలు సన్మానించి, ఈద్ శుభాకాంక్షలు తెలియజేశారు. అంతకుముందు ముస్లిం మత పెద్దలు ప్రత్యేక ప్రార్థనలు చేసి తమ సందేశాన్ని వినిపించారు. ఈ కార్యక్రమంలో గద్వాల మున్సిపల్ చైర్ పర్సన్ జయలక్ష్మి, వైస్ చైర్మన్ శంకర్, పలువురు కౌన్సిలర్లు,ముస్లిం మైనారిటీ సంఘాల ప్రతినిధులు, ఇతర ప్రజాప్రతినిధులు, అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

### మతసామరస్యానికి ప్రతీక రంజాన్ పండుగ
### ముస్లిం సహోదరులకు రంజాన్ శుభాకాంక్షలు
### తెలియుజేసిన ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి



వనపర్తి బ్యూరో మార్చ్ 21 జనం సాక్షి
రంజాన్ పండుగ సందర్భంగా వనపర్తి పట్టణంలోని గోపాల్పేట రోడ్ లో గల ఈద్గా వద్ద ముస్లిం సోదరులు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి,ఈద్గా వద్దకు చేరుకుని ముస్లిం సహోదరులకు రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు.
వనపర్తి మున్సిపల్ చైర్మన్ మాధవి రమేష్, వైస్ చైర్మన్ మధుసూదన్ గౌడ్, మార్కెట్ యార్డ్ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, పీసీసీ సభ్యులు శంకర్ ప్రసాద్, వనపర్తి మండలం మాజీ ఎంపీపీ కిచ్చారెడ్డి, ఖిల్లా ఘణపురం మండల నాయకులు సాయి చరణ్ రెడ్డి, జిల్లా యూత్ అధ్యక్షులు వారికి ఆదిత్య, వనపర్తి పట్టణ కౌన్సిలర్లు, మాజీ కౌన్సిలర్లు, ముస్లిం సోదరులు మైనార్టీ నాయకులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

**రంజాన్ పర్వదినాన ముస్లింల ప్రత్యేక ప్రార్థనలు**

రాజాపూర్, మార్చి 21(జనంసాక్షి) : ముస్లింలు పవిత్ర రంజాన్ మాసంలో ఉపవాస దీక్షలు చేస్తూ, ప్రతి రోజు ప్రత్యేక ప్రార్థనలు చేస్తూ అల్లాను స్మరించుకుంటూ, నెలవంకను చూసిన తర్వాత ఉపవాస దీక్షలు విరమించి రంజాన్ పండుగ ను జరుపుకుంటారు. శనివారం రోజు రాజాపూర్ మండల కేంద్రంలో ఈద్గా ప్రార్దనా స్థలంలో ముస్లిం సోదరులు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మహమద్ జంగీర్, ఆరీఫ్, నంబర్, మహమ్మద్ గౌస్, నజీమ్, ముస్తఫా, అల్తాఫ్ పాల్గొన్నారు.

### అయిజ జనం సాక్షి: అయిజ పట్టణంలో మిన్నంటిన రంజాన్ వేడుకలు

ముస్లిం సోదరులతో కలిసి ప్రార్థనల్లో పాల్గొన్న మున్సిపల్ చైర్మన్ సీఎం సురేష్. జోగులాంబ గద్వాల జిల్లా అయిజ పట్టణంలో పవిత్ర రంజాన్ పండుగను పురస్కరించుకుని పట్టణంలోని ఈద్గా మైదానం పోటెత్తింది. ఈ వేడుకల్లో మున్సిపల్ చైర్మన్ సీఎం సురేష్ పాల్గొని ముస్లిం సోదరులకు పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. సామూహిక ప్రార్థనలు, ఈద్గా వద్ద ఏర్పాటు చేసిన ప్రత్యేక ప్రార్థనల్లో చేశారు.





### ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపిన నిరంజన్ రెడ్డి

వనపర్తి బ్యూరో మార్చ్ 21 జనం సాక్షి
రంజాన్ పండుగ సందర్భంగా వనపర్తి పట్టణంలోని,మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి స్వగృహంలో ముస్లిం మతపెద్దలను,ముస్లిం సోదరులను కలసి ఆయన పండుగ శుభాకాంక్షలు తెలిపారు. అదే విధంగా ఈద్గా దగ్గర బి.ఆర్.ఎస్ నాయకులు, ముస్లిం సోదరులను కలుసుకొని, ఆత్మీయ పలకరింపుతో పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమములో గట్టు యాదవ్ వాకిటి శ్రీధర్ పలుస రమేష్ గౌడ్ నందిమల్ల అశోక్, గంధం. పరంజ్యోతి,మురళీ సాగర్, ఉంగ్లం.తిరుమల్, నాగన్న యాదవ్,ప్రేమ్ నాథ్ రెడ్డి ,సునీల్ వాల్మీకి,నీలస్వామి,వెంకటేష్ ,చిట్యాల. రాము, మంద.రాము, మైనార్టీ అధ్యక్షులు జోహెబ్ హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

### కొల్చారం మండలంలో రంజాన్ వేళ



కొల్చారం, మార్చి 21, (జనం సాక్షి): క్రమశిక్షణ, దాతృత్వం, ధార్మిక చింతనల కలయిక రంజాన్. కొల్చారం మండల వ్యాప్తంగా ముస్లిం సోదరులు రంజాన్ వేడుకను ఘనంగా జరుపుకు న్నారు. పలు గ్రామాలలో ఈద్గాల వద్ద అల్లాహు కు ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ ప్రార్థనలో రంజాన్ మాస విశిష్టతను మత గురువు వివరిం చారు. పేద, ధనిక, తేడా లేకుండా లింగనం చేసుకుంటూ, రంజాన్ శుభాకాంక్షలు చెప్పుకున్నారు.

### భక్తిశ్రద్ధలతో రంజాన్ వేడుకలు

చిలప్ చేడ్,21మార్చి జనంసాక్షి: మండల వ్యాప్తంగా రంజాన్ వేడుకలను ముస్లిం సోదరులు ఘనంగా నిర్వహించుకున్నారు. రంజాన్ పవిత్ర మాసంలో కఠిన ఉపవాస దీక్షలు ముగించుకున్న ముస్లింలు ఇవాళ భక్తిశ్రద్ధలతో పండుగ జరుపుకుంటున్నారు. మసీదులు, ఈద్గాల వద్ద సామూహిక ప్రార్థనలు చేస్తున్నారు. మండల కేంద్రమైన చిలప్ చేడ్ తో పాటు చిట్కూల్ చండూర్ గౌతపూర్ సోమక్కపేట ఫైజాబాద్ బండపోతుగల్ అజ్జమర్రి గంగారం గ్రామాలలోని ముస్లిం సోదరులు మసీదులో వందల మంది ఒక్కచోట చేరి నమాజ్ చేసి, ఒకరికొకరు ఈద్ ముబారక్ చెప్పుకున్నారు.



### సదాశివపేటలో రంజాన్ వేడుకలు

సదాశివపేట మార్చి 21(జనం సాక్షి)
మండల వ్యాప్తంగా ముస్లిం సోదరులు రంజాన్ పండుగను ఘనంగా జరుపుకున్నాను. ఈద్గాల వద్ద సామూహిక నమాజ్ నిర్వహించేం దుకు పురపాలక సంఘం ఆధ్వర్యంలో ముందు గానే విస్తృత ఏర్పాట్లు చేయగా, ఈద్గాల వద్దకు ముస్లింలు చేరుకొని నమాజ్ చేసి ఒకరికి ఒకరు ఆలింగనం చేసుకుంటూ పండుగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. పట్టణంలోని సిద్దాపూర్ ఈద్గా వద్ద మున్సిపల్ చైర్మన్ మునిపల్లి అంజమ్మ సత్యనారాయణ, వైస్ చైర్మన్ రేణుక చిరంజీవి, కౌన్సిలర్ లు నర్సింలు, షాజీ, వాజిద్, మున్సిపల్ మాజీ చైర్మన్ రామ గౌడ్,మాజీ కౌన్సిలర్ లు పట్లూరి నాగరాజ్ గౌడ్, గుండు రవి, పులిమామిడి రాజు,కాంగ్రెస్ నాయకులు కోడూరి శరత్, బిట్ల ప్రేమ్, భరత్, విష్ణువర్ధన్ రెడ్డి, గారెల తుల్జారం, కొత్తగొల్ల శేఖర్, వాజిద్, ఖురేషి, చోటు బాయ్ తదితరులు హాజరై ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు.



**జిల్లా కలెక్టర్‌కు శుభాకాంక్షలు తెలిపిన అధికారులు**

గద్వాల నడిగడ్డ, మార్చి 21 (జనం సాక్షి)
రంజాన్ పండుగను పురస్కరించుకొని కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో శనివారం పలువురు అధికారులు జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ ను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చాలు అందజేసి పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు లక్ష్మీనారాయణ, నర్సింగరావు, ఆర్డీవో శ్రీనివాసరావు,పలువురు జిల్లా అధికారులు, ఇతర మండలాల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

### భక్తిశ్రద్ధలతో ముస్లింలు ప్రార్థనలు

### రంజాన్ శుభాకాంక్షలు తెలిపిన.. బిఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు చింత సాయినాథ్



సదాశివపేట మార్చి 21(జనం సాక్షి) : మండల కేంద్రంలో రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకొని ముస్లిం సోదరులు స్థానిక ఈద్గాల వద్ద ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ముస్లిం పెద్దలు ఖురాన్ సూక్తులను బోధించారు. అనంతరం ఒకరికి ఒకరు ఆలింగనం చేసుకుంటూ ఈద్ ముబారక్ చెప్పుకున్నారు. ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలని అల్లాను ప్రార్థించినట్లు ముస్లిం పెద్దలకు తెలిపారు. ఈద్గాల వద్ద బి రాష్ట్ర నాయకులు చింతా సాయినాథ్,మున్సిపల్ కౌన్సిలర్ లు కొత్తగొల్ల సోమశేఖర్, ఫణి కృష్ణ,నాసిర్, బిఆర్ఎస్ నాయకులు దిడిగే నాగేష్,నాగుల విజయ్ కుమార్ తదితరులు హాజరై రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు.

### భక్తి శ్రద్ధలతో రంజాన్ వేడుకలు

నారాయణపేట మార్చి 21(జనం సాక్షి): ముస్లింల పవిత్ర పండగ రంజాన్ వేడుకలు నారాయణపేట జిల్లా వ్యాప్తంగా ఘనంగా జరిగాయి. పండుగ సందర్భంగావ్ ముస్లింలు ఉదయమే చిన్న పెద్దలు అందరూ ఈద్గాకు చేరుకుని ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అక్కడ ఒకరికొకరు ఆలింగనం చేసుకుని శుభాకాంక్షలు తెలుపుకున్నారు.కాగా నారాయణపేట జిల్లా కేంద్రం లోనీ ఈద్గా లో వివిధ పార్టీల నాయకులు చేరుకుని రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే ఎస్ రాజేందర్ రెడ్డి,డిసిసి మాజీ అధ్యక్షుడు శివకుమార్ రెడ్డి,జిల్లా బీజేపీ అధ్యక్షుడు సత్య యాదవ్,కౌన్సిలర్ అపిరెడ్డి పల్లి రాము తదితరులు పాల్గొన్నారు.





# అమెరికాలో మెడికల్ సీటు సాధించిన విద్యాకుసుమం

మక్తల్, మార్చి 21 (జనంసాక్షి)



ఊట్కూర్ మండల పరిధిలోని నిడుగుర్తి గ్రామానికి చెందిన విద్యాకుసుమం అమెరికాలోని జార్జియా మెడికల్ పిజి సీటు సాధించి పలువురిచేత శభాష్ అనిపించుకుంటుంది. ఊట్కూర్ మండలపరిధిలోని నిడుగుర్తి గ్రామానికి చెందిన డాక్టర్ కౌండిన్య శ్రీజ గౌడ్ అమెరికాలోని జార్జియా మెడికల్ కాలేజీలో పీజీ సీటు సాధించింది. ఈ సందర్భంగా తల్లిదండ్రులు రాజశేఖర్ గౌడ్ ఉపాధ్యాయుడు, పద్మావతి మాట్లాడుతూ శ్రీజ చిన్నప్పటి నుంచే చురుకైన విద్యార్థిని అని వైద్య విద్య ఎం.బి.బి ఎస్ ను హైదరాబాద్ లోని కామినేని ఆసుపత్రిలో పూర్తి చేసిందని ఉన్నత విద్యకై 2025 డిసెంబర్ లో యునైటెడ్ స్టేట్స్ ఎమిలి స్టెప్ టు ఎంట్రెన్స్ రాయగా 300 మార్కులకు గాను 252 మార్కులు సాధించి అమెరికాలోని జార్జియాలో గల ప్రతిష్టాత్మక దక్షిణ ప్రాంతీయ వైద్య కేంద్రమైన ప్రైమ్ సౌత్ కన్సార్టియం రివర్డేల్ లో ఇంటర్నల్ మెడికల్ పీజీ సీటు సాధించి ఎందరికో ఆదర్శంగా నిలిచింది. అనంతరం పెదనాన్న,పెద్దమ్మ రాజు గౌడ్,యమునలు మాట్లాడుతూ మట్టిలో మాణిక్యం లాగా గ్రామీణ నేపథ్యం నుంచి వచ్చి అమెరికాలోని ప్రతిష్టాత్మక కాలేజీలో పిజి మెడికల్ సీటు సాధించడం చాలా సంతోషం అన్నారు. విద్యార్థిని అమెరికాలో మెడికల్ పిజి సీటు సాధించడంతో సర్పంచ్ రాములు, మాజీ ఎంపిటీసీ కృష్ణార్జున్ రెడ్డి హర్షం వ్యక్తం చేస్తూ అభినందించారు.

## సీఎం సహాయనిధి నిరుపేదలకు భరోసా

- శాసనమండలి డిప్యూటీ చైర్మన్ బండ ప్రకాష్ ముదిరాజ్



కల్వకుర్తిరూరల్,మార్చ్ 21,(జనంసాక్షి):–కల్వకుర్తి మండలం తర్నికల్ గ్రామానికి చెందిన గౌడుగు కృష్ణయ్య కు 54 వేల రూపాయలు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుశాసనమండలి డిప్యూటీ చైర్మన్ బండ ప్రకాష్ ముదిరాజ్ చేతుల మీదుగా వారి కుటుంబానికి అందించారు.వారు మాట్లాడుతూ సీఎం రిలీఫ్ ఫండ్ పేదలకు పెద్దవరం అని శాసనమండలి డిప్యూటీ చైర్మన్ బండ ప్రకాష్ తెలిపారు. నాగర్ కర్నూల్ జిల్లా మత్స్య పారిశ్రామిక సహకార సంఘం డైరెక్టర్ గౌడుగు బాల్ చందర్, గౌడుగు ఆదర్శ్, గౌడుగు మహేష్ పాల్గొన్నారు.

## ప్రభుత్వ అధికారులకు ప్రజలకు మధ్య వారధి దినపత్రికలు : ఎస్సై నరేష్ కుమార్

- నూతన ఎస్ఐ నరేష్ కుమార్ కు జనం సాక్షి క్యాలెండర్ అందించిన జనం సాక్షి విలేకరి

వీపనగండ్ల, మార్చి 22( జనం సాక్షి )

వీపనగండ్ల మండల స్థానిక నూతన ఎస్సై నరేష్ కుమార్ జనం సాక్షి దినపత్రిక క్యాలెండర్ ను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ వార్త దినపత్రికలు ప్రభుత్వాలకు ప్రజలకు మధ్య వారధిగా ఫోర్త్ ఎస్టేట్ గా పని చేస్తున్నాయని అన్నారు.దినపత్రిక విలేఖరులు సమాజానికి సేవ చేయడంలో ముందుంటారని అన్నారు.విలేఖరులు తమ వంతు బాధ్యతగా ప్రజా సమస్యలను గుర్తించి ప్రభుత్వ అధికారులకు తెలియజేయడం,శాంతి భద్రతలు కాపాడడంలో తమ వంతు బాధ్యతలను నిర్వర్తించడం అభినందనీయమని అన్నారు.ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ వెంకటేష్, నవ భూమి విలేఖరి మీసాల నాగరాజు,కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి రాధాకృష్ణ,మండల కార్యదర్శి డి.మురళి,టీఎస్ యుటిఎఫ్ పానగల్ మండల ప్రధాన కార్యదర్శి డి.రాముడు, జనం సాక్షి విలేఖరి డి.నాగేష్ తదితరులు పాల్గొన్నారు.



# రాంపూర్‌లో సిసి రోడ్ల పనులు ప్రారంభం

### కొల్చారం మండల అధ్యక్షులు నాగుల గారి మల్లేశం గౌడ్



కొల్చారం, మార్చి 21, (జనం సాక్షి): మెదక్ జిల్లా ఇన్చార్జి మంత్రి వివేక్ వెంకటస్వామి ఆదేశం మేరకు నర్సాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఆవుల రాజిరెడ్డి సహకారంతో కొల్చారం మండలంలోని రాంపూర్ గ్రామపంచాయతీకి భారీగా నిధులు మంజూరు అయ్యాయని కొల్చారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాగుల గారి మల్లేశం గౌడ్ అన్నారు. ఉపాధి హామీ పథకం కింద మంజూరైన నాలుగు సీసీ రోడ్ల నిర్మాణం పనులను శనివారం కొల్చారం మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాగుల గారి మల్లేశం గౌడ్ కొబ్బరికాయ కొట్టి పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాంపూర్ గ్రామ అభివృద్ధికి కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడు అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. నియోజకవర్గ ఇన్చార్జ్ ఆవుల రాజిరెడ్డి ద్వారా మరిన్ని నిధులు మంజూరు చేయించి గ్రామంలో మిగిలి ఉన్న సిసి రోడ్లు మురికి కాలువల సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. జిల్లా ఇన్చార్జి మంత్రి వివేక్ వెంకటస్వామి మారుమూల గ్రామాల అభివృద్ధికై ప్రత్యేక దృష్టి సారించారని ఇందులో భాగంగానే ఈ నిధులు కేటాయించారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ నెల్లి రాజు సంగమేశ్వర్ ఉపసర్పంచ్ తంగళ్ళ శ్రీశైలం వార్డు సభ్యులు సీనియర్ నాయకులు జంగిటి పోచయ్య మాజీ ఉపసర్పంచ్ గోవర్ధన్ రెడ్డి గ్రామ శాఖ అధ్యక్షులు జంగిటి నాగరాజు పార్టీ కార్యకర్తలు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## హిందూ ధర్మాన్ని కాపాడుకునేందుకే నగర సంకీర్తన

సదాశివపేట మార్చి 21(జనం సాక్షి) సనాతన హిందూ ధర్మాన్ని కాపాడుకునేందుకే విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో నగర సంకీర్తన నిర్వహించడం జరుగుతుందని విశ్వహిందూ పరిషత్ జిల్లా అధ్యక్షుడు నాగులపల్లి పవన్ కుమార్ గౌడ్ తెలిపారు. శనివారం 10వ రోజున నగర సంకీర్తనలు భాగంగా పట్టణం లోని జ్యోతి థియేటర్ పక్కన భవాని మందిరం నుండి ప్రారంభమై గొల్లకెరి, నాగుల కట్ట, గొల్లకేరి భవాని మందిరం,చాకలకేరి పెద్దమ్మ గుడి నుండి లోపలి కోట హనుమాన్ మందిరం వరకు చేరుకొని సామూహి కంగా శ్రీరామ జయరామ జయ జయ రామ అను కీర్తనతో నగర సంకీర్తన



అనంతరం ఆలయంలో పూజలు నిర్వహించి సామూహిక హనుమాన్ చాలీసా పారాయణం,లింగాష్టకం పారాయణ చేశారు. ఈ కార్యక్రమంలో హిందూ సంఘాల నాయకులు, భక్తులు పాల్గొన్నారు.

# ఎస్‌హెచ్‌జీ మహిళలకు మార్కెట్ వేదిక

### గ్రామీణ భారత్ మహోత్సవం ప్రారంభం..

**భారతి నగర్ :** భారతి నగర్ డివిజన్ పరిధిలోని ఎల్ఐజి కాలనీలో నాబార్డ్ సహకారంతో ఈశ్వరాంబ మహిళా సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా స్థాయి స్వయం సహాయక సంఘాల మేళా - గ్రామీణ భారత్ మహోత్సవం ఘనంగా ప్రారంభమైంది. కార్యక్రమాన్ని జిహెచ్ఎంసీ ప్రాజెక్ట్ ఆఫీసర్ స్వాతి, నాబార్డ్ డీడీఎంలు ఎం.వి. కృష్ణ తేజ, నిఖిల్ రెడ్డి, మెదక్ డీసీసీబీ సీఈఓ సురేష్ ,భారతీనగర్ మాజీ కార్పొరేటర్ సింధు ఆదర్శ్ రెడ్డి లు ముఖ్య అతిథులుగా హాజరై ప్రారంభించారు. మేళా ద్వారా మహిళా సంఘాల ఉత్పత్తులకు మెరుగైన మార్కెటింగ్ అవకాశాలు కల్పించడం, కొనుగోలుదారులతో నేరుగా పరిచయం ఏర్పరచడం, భారీ ఆర్డర్లను పొందే అవకాశం కల్పించడం ప్రధాన ఉద్దేశమని నిర్వాహకులు తెలిపారు. పట్టణ వినియోగదారుల అభిరుచులు, అవసరాలను తెలుసుకునే వేదికగా కూడా ఇది ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. రెండు రోజుల పాటు --- మార్చి 21, 22 తేదీలలో ---



మేళా కొనసాగనుంది. ఈ సందర్భంగా ఎస్ హెచ్ జి సభ్యులు తమ ఉత్పత్తులను సమర్థవంతంగా విక్రయించుకునే విధానాలపై ఈశ్వరాంబ మహిళా సొసైటీ సభ్యులు మార్గదర్శనం అందించారు. కార్యక్రమంలో సొసైటీ కార్యదర్శి సత్యవతి, ఎల్ఐజి కాలనీ అధ్యక్షుడు యాదగిరి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# ప్రజా పాలనలో ప్రజా బడ్జెట్

### వ్యవసాయం ,విద్య, సాగునీటి ప్రాజెక్టులకు ప్రాధాన్యత

### ప్రజా ఆమోద బడ్జెట్ పట్ల హర్షం

### మార్కెట్ కమిటీ చైర్మన్ బండారు శ్రీనివాస్ గౌడు వెల్లడి



వనపర్తి బ్యూరో మార్చి 21 జనంసాక్షి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేయడానికి ప్రవేశపెట్టిన 2026–27 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన ప్రజా పాలనాలో ప్రజా ఆమోద బడ్జెట్ రాష్ట్రంలోని నాలుగు కోట్ల ప్రజల జీవితాలలో వెలుగులు నింపుతుందని ఈ బడ్జెట్ భావి తరాలకు ఆదర్శంగా ఉంటుందని వనపర్తి వ్యవసాయం మార్కెట్ కమిటీ చైర్మన్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బండారు శ్రీనివాస్ గౌడ్ హర్షం వ్యక్తం చేశారు. బడ్జెట్ సమావేశాలలో రాష్ట్ర ఆర్థిక మంత్రి ప్రవేశపెట్టిన బడ్జెట్ అందరికీ ఆమోదయోగంగా ఉందని మొత్తం 3,24,234 కోట్ల బడ్జెట్ వివిధ పద్దుల రూపంలో ఆయా శాఖలకు కేటాయించడం అభినందనీయమని అన్నారు. అంతేకాక ఈ బడ్జెట్ తో పాటు రాష్ట్రంలో ప్రధానంగా మరో 9 కొత్త సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టిందని ఆయన ఈ సందర్భంగా వెల్లడించారు. బడ్జెట్ తో పాటు కొత్తగా ప్రవేశపెట్టిన ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం కింద రాష్ట్రంలోని తెల్ల రేషన్ కార్డు కలిగిన ప్రతి కుటుంబానికి 5 లక్షల రూపాయలు సహాయాన్ని అందించే విధంగా ఒక గొప్ప బృహత్తర కార్యక్రమాన్ని చేపట్టిందని ఆయన సంతోషాన్ని వ్యక్తం చేశారు. అనేక సంక్షేమ పథకాలకు ఈ బడ్జెట్ లో అత్యధిక ప్రాధాన్యత కల్పిస్తూ నిధులు కేటాయించడం పట్ల రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పరిపాలనలో రాష్ట్రం అభివృద్ధి దిశగా అడుగులు ముందుకు వేస్తుందని రాబోయే మూడు సంవత్సరాల కాలంలో వనపర్తి అసెంబ్లీ నియోజకవర్గంలో ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి నాయకత్వంలో ఈ నియోజకవర్గ అన్ని రంగాలలో అభివృద్ధి సాధిస్తుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

# ప్రభుత్వ పథకాలను సద్వినియోగంవచేసుకోవాలి : ఎంపి. డీకే అరుణ



నారాయణపేట జిల్లా బ్యూరో మార్చి 21(జనం సాక్షి): పేద ప్రజలు ప్రభుత్వం అందించే సంక్షేమ పథకా లను సద్వినియోగం చేసుకోవాలని పాలమూరు ఎంపీ డి కే అరుణ అన్నారు. శనివారం ఆమె క్యాంపు కార్యాల యంలో నారాయ ణపేట నియోజక వర్గానికి చెందిన అయిదు మంది లబ్ధిదారుల కు సి ఎం రిలీఫ్ ఫండ్ చెక్కు లను పంపిణీ చేశారు.

నారా యణపేట పట్టణానికి చెందిన అనారోగ్యంతో బాధపడిన వారికి వైద్య ఖర్చుల నిమి త్తం ప్రభుత్వం పరంగా చెక్కులుఅందజేశారు.

నారాయణపేట పట్టణానికి చెందిన టక్ సూర్యకాంత్ కు 14 వేలు, రూప కు 24 వేలు,కందు కూరు నర్సమ్మ కు11 వేలు, దామరిగిద్ద మండలం జే.మొగులప్ప కు11 వేలు,సి సి కుంటకు చెందిన గోళ్ళ మణెమ్మకు 38 వేల చెక్కు లను అందజేశారు.ఈ సందర్భంగా ఎంపి అరుణమ్మ మాట్లాడుతూ ప్రతి వ్యక్తి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేసే సంక్షేమ పథ కాలను సద్వినియోగం చేసు కోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కేంద్ర ప్రభుత్వ అదనపు న్యాయవాది నందు నామాజీ,బిజెపి నాయకులు మొగులప్ప,ఉమాకాంత్,లబ్ధిదారుల కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# బైక్‌ను ఢీ కొట్టిన కారు



కొల్చారం, మార్చి 21, (జనం సాక్షి): కౌడిపల్లి వైపు బైకుపై వెళ్తున్న క్రమంలో వెనుక నుంచి వస్తున్న కారు అతివేగంగా డి కొనడంతో అక్కడికక్కడే మృతిచెందిన ఘటన కొల్చారం మండల కేంద్రంలో చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాలు.. మృతుడు చిన్న ఘనపూర్ ఐ ఎం ఎల్ డిపోలో విధులు నిర్వహించే నాగం నాగేష్ గా గుర్తించారు. కొల్చారం మండలంలోని చిన్నగనాపూర్ గ్రామానికి చెందిన నాగం నాగేష్ ( 39) బైక్ పై కౌడిపల్లి వైపు వెళ్తున్న క్రమంలో వెనకనుంచి వస్తున్న కారు అతివేగంగా ఢీకొనడంతో అక్కడికక్కడే మృతి చెందారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# శ్రీ తిమ్మప్ప స్వామిని దర్శించుకున్న అదనపు కలెక్టర్ కుటుంబం



మల్దకల్ మార్చి 21 (జనంసాక్షి)జోగులాంబ గద్వాల జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ లక్ష్మీనారాయణ కుటుంబ సభ్యులతో శనివారం శ్రీ స్వయంభు లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవాలయాన్ని సందర్శించుకున్నారు. ఇటీవల ఆయన కుమారుడి వివాహం కావడంతో వారితో కలిసి దేవాలయానికి రాగా దేవాలయ చైర్మన్ పట్వారి ప్రహ్లాద రావు అర్చకులు పూర్ణకుంభ స్వాగతం పలికి దేవాలయంలో అర్చనలు నిర్వహించారు. అనంతరం గారికి స్వామివారి శేష వస్త్రంతో ఘనంగా సన్మానించారు. మాజీ సింగిల్ విండో అధ్యక్షుడు తిమ్మారెడ్డి, బాబురావు, చంద్రశేఖర్ రెడ్డి, చంద్రశేఖర రావు ఉన్నారు.

# త్వరలోనే పూలే దంపతుల విగ్రహాల ఆవిష్కరణ



మక్తల్, మార్చి 21 (జనంసాక్షి) మహాత్మ జ్యోతిబాపూలే, సావిత్రిబాయి పూలేవిగ్రహాలే విగ్రహం ఆవిష్కరణ త్వరలోనే ప్రారంభం కానుందని ప్రజా సంఘాల నాయకులు అన్నారు. ఈ సందర్భంగా మఖ్తల్ మున్సిపాలిటీ కేంద్రంలోని అతిథి గృహంలో స్వచ్ఛంద విరాళాల సేకరణ కరపత్రాలను విడుదల చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ భారతదేశ మొట్టమొదటి ఉపాధ్యాయులు మహాత్మ జ్యోతిబాపూలే, సావిత్రిబాయి పూలే విగ్రహాలను మక్తల్ పట్టణ కేంద్రంలోని కర్ని క్రాస్ రోడ్ దగ్గర పూలే చౌరస్తాలో ఏర్పాటు చేయాలని మక్తల్ పట్టణ కేంద్రానికి చెందిన ప్రజా సంఘాలు, బీసీ సంఘాలు నిర్ణయించాయి.

ఈ క్రమంలో గతంలో అమరుడు నర్సింలు టీచర్ ఏర్పాటు చేసిన జ్యోతిబాపూలే విగ్రహంతో పాటు కొత్తగా సావిత్రిబాయి పూలే విగ్రహాన్ని కూడా ఏర్పాటు చేసి ఈ ఇద్దరి మహనీయులను గౌరవించుకోవాలని ప్రజా సంఘాల నాయకులు తీర్మానించారు. అతి త్వరలోనే ఈ మహనీయుల విగ్రహాలను ఆవిష్కరించుకోవలసిన అవసరం మనందరిపై ఉందని తెలిపారు. దళిత బహుజన చైతన్యం కలిగిన మక్తల్ పట్టణంలో పూలే దంపతుల విగ్రహాలు ఏర్పాటు చేసుకోవడం మనందరి చైతన్యానికి నిదర్శనమని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజాసంఘాల నాయకులు అడ్వకేట్ దత్తాత్రేయ, బీసీఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షులు కె.రామాంజనేయులు గౌడ్, నాస్తిక సమాజం రాష్ట్ర నాయకులు డి.హెచ్.జి.పోలప్ప, మానవ హక్కుల కార్యకర్త మద్దిలేటి, అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు పృథ్వీరాజ్, డిటిఎఫ్ సూర్య చంద్ర, జ్యోతిరావు పూలే బీసీ సంఘం నాయకులు ఈసరి శ్రావణ్ కుమార్, దళిత నాయకులు జీర్గల్ నాగేష్ మాదిగ, బండారి ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.



# అంత్యక్రియలో రాహుల్ కిరణ్

రాయి కోడ్, మార్చి 21( జనం సాక్షి) రాయికోడ్ గ్రామ సర్పంచ్ బాలమోల తుకారం సోదరుడు బాలమోల మల్లేశం గుండెపోటుతో మరణించడం జరిగింది. శనివారం నాడు ఆయన స్వగ్రామం రాయికోడ్ లో నిర్వహించిన అంత్యక్రియల్లో రాష్ట్ర టిఆర్ఎస్ నాయకులు రాహుల్ కిరణ్ పాల్గొన్నారు. వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేసి, పార్టీ ఎల్లవేళలా వారి కుటుంబానికి అండగా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు చేవెళ్ల విటల్ , బిఆర్ఎస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి శంకర్, మాజీ కో ఆప్షన్ మెంబర్ అబెదఅలీ ,సర్పంచులు మహబూబ్ పటేల్, బసవరాజ్, నరేష్ ,మొగులయ్య, యువత అధ్యక్షులు అంజి, మండల నాయకులు రవీందర్ కుమార్ ,శ్యామ్, పలువురు మండల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# 2వ రోజు బేతాళ స్వామికి బండ్ల ఊరేగింపు



మెదక్, మార్చి 21 (జనం సాక్షి): మెదక్ జిల్లా హవేలీ ఘనపూర్ మండలం కూచంపల్లి గ్రామంలో ఉగాది ఉత్సవాల్లో భాగంగా రెండవ రోజు శ్రీ బేతాళ స్వామికి బండ్ల ఊరేగింపు ఘనంగా జరిగాయి ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు ఆలయ ఈవో గ్రామ సర్పంచ్ ఉప సర్పంచ్, వార్డు నెంబర్లు గ్రామ పెద్దలు భక్తులు భారీ ఎత్తున పాల్గొన్నారు.

# ఇటికేపల్లి రామ్ మందిర్‌లో ప్రారంభమైన సప్తాహ



రాయికోడు, మార్చి 21, (జనం సాక్షి) మండల పరిధిలోని ఇట్టికేపల్లి గ్రామంలోని శ్రీ సీతారామచంద్ర స్వామి ఆలయంలో గ్రామ పెద్దల సమక్షంలో సప్తహ భజన కార్యక్రమం ప్రారంభించారు. ఉదయం దేవాల యంలో ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించిన అనంతరం కార్యక్రమాన్ని ప్రారంభించారు.శుక్రవారం రాత్రి ఆలయంలో ఇటికేపల్లి గ్రామం తో పాటు వివిధ గ్రామాల భజన మండలి భక్తులు భజన కీర్తనలు నిర్వహించి రాత్రంతా జాగరణ చేశారు.ఈ సందర్భంగా పలువురు కమిటీ సభ్యులు మాట్లాడుతూ ఈ సప్తహ కార్యక్రమం శ్రీరామ నవమి వరకు కొనసాగుతుందని తెలిపారు. ప్రతిరోజు దేవాలయం వద్ద తీర్థ ప్రసాదాలు అందించనున్నట్లు చెప్పారు. వివిధ గ్రామాలలోని భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని దైవ కార్యక్రమాన్ని విజయవంతం చేసి తీర్థప్రసాదాలు స్వీకరించాలని వారు కోరారు.కార్యక్రమంలో సర్పంచ్ తమలి రాజు, మాజీ ఎంపీటీసీలు నల్లోల ఆగమయ్య,పండరి, సంజీవరెడ్డి, భజన మండలి భక్తులు బసవరాజ్, పలువురు గ్రామ పెద్దలు,మాజీ ప్రజా ప్రతినిధులు, భజన మండలి భక్తులు పాల్గొన్నారు.

# తాళం వేసిన ఇళ్లే టార్గెట్‌గా దొంగతనాలు

మిడ్జిల్. మార్చి 21 (జనం సాక్షి) మండలంలోని బైరశీపల్లి గ్రామానికి చెంధిన బండారి జయమ్మ ఎ/శీ ఈశ్వరయ్య కుటుంబసబ్యులు ఎప్పటి లాగ తేధి 20.03.2026 రోజు న రాత్రి బోజనం చేసి వారి ఇంట్లో పడుకున్నారు. తిరిగి తరువత రోజు అనగ 21.03.2026 న ఉదయం 06:00 గంటలకి లెచి చూడగా వారి ఇంట్లో ఒక గధి తలపులు తెరుచుకుని ఉన్నాయి. లోనికి వెల్లి చూడగా ఇంట్లో నుండి 2 తులాల వెండి ఉంగరాలు, అర్ధ తులం బంగారం, 14 తులాల వెండి గొలుసులు మరియు 4000 నగధు గుర్తుతేలియని వ్యక్తులు దొంగతనం చెసారు. అని జయమ్మ పోలీస్ స్టేషన్ లో పిర్యాదు. చేసింది జయమ్మ. ఫిర్యాదు మేరకు కేసు నామోదు చేసి విచారణ చేస్తున్నట్లు ఎస్సై శివ నాగేశ్వర్ నాయుడు. తెలిపారు.

# రంజాన్ పండుగ సోదరభావానికి ప్రతీక





జడ్చర్ల, మార్చి 21 (జనంసాక్షి): రంజాన్ పర్వదినం సోదరభావానికి, ప్రేమకు, ఐక్యతకు నిదర్శనమని జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి అన్నారు. శనివారం జడ్చర్ల మున్సిపాలిటీ పరిధిలోని పాతబజార్, జడ్చర్ల టౌన్, కావేరమ్మపేట తదితర ప్రాంతాలలో ముస్లిం సోదరులు అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించుకున్న రంజాన్ వేడుకల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముస్లిం సోదరులతో కలిసి ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్న ఎమ్మెల్యే వారికి పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పవిత్ర రంజాన్ మాసం క్రమశిక్షణకు, దానగుణానికి మారుపేరని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అన్ని వర్గాల అభివృద్ధికి కట్టుబడి ఉందని, మైనార్టీల సంక్షేమం కోసం అనేక పథకాలను అమలు చేస్తోందని వెల్లడించారు. ఈ వేడుకల్లో స్థానిక ప్రజా ప్రతినిధులు, ముస్లిం మత పెద్దలు, నాయకులు పాల్గొన్నారు.

## మత సామరస్యానికి ప్రతీక రంజాన్

- మాజీ మంత్రి లక్ష్మారెడ్డి



జడ్చర్ల, మార్చి 21 (జనంసాక్షి): రంజాన్ పండుగ మత సామరస్యానికి, సమైక్యతకు ప్రతీక అని మాజీ మంత్రి డాక్టర్ సి. లక్ష్మారెడ్డి అన్నారు. శనివారం రంజాన్ పర్వదినం సందర్భంగా జడ్చర్ల పట్టణంలోని పాత బజార్, కావేరమ్మపేట ఈద్గా వద్ద ముస్లిం సోదరులు నిర్వహించిన ప్రత్యేక ప్రార్థనలలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఈద్గా వద్ద ఈద్ ముబారక్ తెలియజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పవిత్ర రంజాన్ మాసం క్రమశిక్షణకు, దానగుణానికి నిదర్శనమని పేర్కొన్నారు. అల్లా దీవెనలు ప్రజలందరిపై ఉండాలని, ప్రతి ఒక్కరూ సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ముస్లిం పెద్దలు, కార్యకర్తలు, పట్టణ ప్రముఖులు పాల్గొన్నారు.

## ఖుషీ సే.. గలే మిలావ్

సంగారెడ్డి, మార్చు 20(జనం సాక్షి)
ఖుషీ ఖుషీ మాటలతో తీపి పంచే మిఠాయి రుచులతో రమజాన్ పంచే ప్రేమ మధురం. నిండు మనసుతో, ఉత్తమ జీవన విధానంతో ప్రియమైన దేవునికి ఆత్మీయ ప్రార్థనలు. దైవ స్మరణలో ఉపవాస దీక్షలు... కనిపించే ప్రతి మనిషికీ ఆప్యాయ ఆలింగనం... సాయం కోరే సాటి వాళ్లకు తోచినంత దానం... వీటన్నిటిలో మానవుని పరిపూర్ణ ప్రేమకు నిదర్శ నంగా నిలిచే రమజాన్ పరమ పవిత్రం. శుభప్రదం.





సంగారెడ్డి జిల్లా వ్యాప్తంగా రంజాన్ పండగ భక్తి శ్రద్ధలతో చేసుకున్నారు. ముఖ్యంగా జిల్లా కేంద్రమైన సంగారెడ్డి తో పాటు సదాశివపేట, కోహీర్, జహీరాబాద్, మొగుడంపల్లి, రాయి కోడ్, న్యాల్కల్, జోగిపేట, పఠాన్ చెరువు, మునిపల్లి, నారాయఖేడ్ తదితర మండలాల్లో ఘనంగా నిర్వహించడం జరిగింది.

**మసీదుల వద్ద ప్రత్యేక ప్రార్థనలు...**
రంజాన్ వేడుకలు ముస్లింసోదరులు శనివారం భక్తి శ్రద్ధలతో జరుపుకున్నారు. మసీదులకు వెళ్లి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ప్రార్థనల అనంతరం 30 రోజులా చేపట్టిన దీక్షలను ముస్లింలు విరమించారు. పేద, ధనిక అనే తేడాలేకుండా ప్రతి ఒక్కరూ కొత్త బట్టల ధరించి మసీదుల్లో భక్తి శ్రద్ధలతో అల్లాహ్ ని ప్రార్థించారు. ఒకరినొకరు ఆలింగనంచేసుకుని శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు.

**మునిపల్లిలో...** మునిపల్లి మండలంలోని పెద్దచెల్మెడ, మునిపల్లి , బుదేరా , కంకల్, ఖమ్మం పల్లి , చిన్న చెల్మెడ, మగ్దూంపల్లి, లింగంపల్లి, అంతారం , తక్కడపల్లి తదితర గ్రామాలలో ముస్లిం సోదరులు ఉదయం మసీదుల వద్ద ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి ఉపవాస దీక్షలు విరమించారు. అనంతరం ఒకరికి ఒకరు ఆలింగనం చేసుకుంటూ రంజాన్ పండగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఆయా గ్రామాలలో అందరిని కలిసి పండగ శుభాకాంక్షలు తెలియజేశారు.

## మల్దకల్ మండలంలో ఘనంగా రంజాన్



మల్దకల్ మార్చి 21(జనంసాక్షి)
మండలంలోని రంజాన్ పండుగను శనివారం ముస్లింలు భక్తిశ్రద్ధలతో ఘనంగా జరుపుకున్నారు. మండలంలోని బిజ్వారం, అమరవాయి, తాటికుంట,ఎల్కూరు పాల్వాయి,కుర్తి రావులచెరువు,విఠలాపురం తదితర గ్రామాలలో రంజాన్ వేడుకలను జరుపుకున్నారు. మల్దకల్ మండల కేంద్రంలోని ఈద్గా దగ్గర ప్రత్యేక ప్రార్థనలు చేసి అనంతరం ఒకరికి ఒకరు ఆలింగనం చేసుకున్నారు.

## ముస్లీమ్ సోదరులకు శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే మాణిక్ రావు

జహీరాబాద్, మార్చు 21( జనం సాక్షి)
జహీరాబాద్ పట్టణములో ముస్లింలు రంజాన్ పండుగను ఘనంగా జరుపుకొన్నారు.హిందూ ముస్లింలు కలిసిమెలిసి అలయ్ బలయ్ చేసుకొని ఒకరికొకరు





సగభాకాంక్షలు తెలుపుకున్నారు.పట్టణంలోని ఈద్గాహ్ వద్ద పవిత్ర రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకుని నిర్వహించిన ప్రత్యేక ప్రార్థన కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో శాసనసభ్యులు శ్రీ కొనింటి మాణిక్ రావు గారు పాల్గొని ముస్లిం సోదరులతో కలిసి ప్రార్థన కార్యక్రమంలో పాల్గొన్నారు .ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారిని ముస్లిం మత పెద్దలు, స్థానిక ప్రముఖులు సాదర స్వాగతం పలికారు. అనంతరం ఎమ్మెల్యే గారు రంజాన్ పర్వదిన శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రంజాన్ మాసం క్రమశిక్షణ, నిష్ఠ, సహనం, దాతృత్వం మరియు మానవతా విలువలకు ప్రతీకగా నిలుస్తుందని పేర్కొన్నారు. ప్రతి కుటుంబం సుఖసంతోషాలతో ఉండాలని, అల్లా ఆశీస్సులు అందరికీ లభించాలని ఆకాంక్షించారు. స్థానిక ప్రజాప్రతినిధులు, ముస్లిం మత పెద్దలు, ఈద్గాహ్ కమిటీ సభ్యులు, పార్టీల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా రంజాన్ వేడుకలు..



చౌటకూర్, మార్చి 21 (జనం సాక్షి):
మండల కేంద్రాల్లో పవిత్ర రంజాన్ (ఈద్-ఉల్-ఫితర్) పర్వదిన వేడుకలు మైనార్టీ సోదరులు శనివారం అత్యంత ఘనంగా, భక్తిశ్రద్ధలతో జరిగాయి. ముస్లిం సోదరులు నెల రోజుల ఉపవాస దీక్షల నియమ నిష్ఠలతో ఉపవాసదీక్షలు చేపట్టిన మైనార్టీలు ఆయా గ్రామాల్లోని వేరు వేరుగా పురవీధుల గుండా అల్లాను స్మరిస్తూ ఈద్గా వద్దకు చేరుకొని ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి అనంతరం, ఉదయాన్నే కొత్త వస్త్రాలు ధరించి ఈద్గాలు, మసీదులలో సామూహిక ప్రత్యేక ప్రార్థనలు (నమాజ్) నిర్వహించారు. అనంతరం ఒకరికొకరు ఆలింగనం చేసుకుంటూ 'ఈద్ ముబారక్' శుభాకాంక్షలు తెలుపుకున్నారు. మండలంలో గ్రామ గ్రామాన ప్రజలు సాంప్రదాయబద్ధంగా పండుగను జరుపుకోవడంతో, మత సామరస్యానికి ప్రతీకగా ఈ వేడుకలు నిలిచాయి.

## శివ్వంపేటలో ఘనంగా రంజాన్

శివ్వంపేట మార్చి 21 జనంసాక్షి : రంజాన్ పర్వ దినోత్సవాన్ని పరిష్కరించుకొని మండల పరిధిలోని దొంతి, గోమారం, నవాబుపేట, గూడూరు గ్రామాల ఈద్గాల వద్ద రంజాన్ పండుగ సందర్భంగా ముస్లిం సోదరులు ప్రత్యేక ప్రార్థనలు శనివారం నిర్వహించారు. ప్రార్థనలు ముగిసిన తర్వాత మండల పరిధిలోని గోమారం గ్రామంలో ముస్లిం సోదరులను నర్సాపూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్



పెద్దపట్లోరి మాధవరెడ్డి వారిని మర్యాదపూర్వకంగా కలిసి ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు. వివిధ గ్రామాల్లో కూడా వివిధ పార్టీల నాయకులు కూడా పాల్గొని మైనార్టీ నాయకులు మన్సూర్, షఫీయోద్దీన్, లాయక్, సయ్యద్ దావూద్, ఉప తహసిల్దార్ షఫియోద్దీన్ లకు రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు.

## బందోబస్తును పరిశీలించిన డీఎస్పీ



నారాయణపేట మార్చి 21(జనం సాక్షి): రంజాన్ పండుగ సందర్భంగా జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ ఆదేశాల మేరకు నారాయణ పేట జిల్లాలోని ఈద్గాలు, మసీదులు, ప్రార్థన మందిరా ల వద్ద ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు పోలీస్ అధికారులు, సిబ్బంది కట్టుదిట్ట మైన బందో బస్తు నిర్వహించారు. ఈ సందర్భంగా డిఎస్పీ ఎన్.లింగయ్య జిల్లా కేంద్రంలోని బువ్వమ్మ గుట్ట ఈద్గా వద్ద బందోబస్తు ఏర్పాట్లను పరిశీలించారు. భద్రతా ఏర్పాట్లు సక్రమంగా ఉండేలా అవసరమైన సూచ నలు సిబ్బందికి ఇచ్చారు. అనంతరం అక్కడికి విచ్చేసి న ముస్లింలకు రంజాన్ పం డుగ శుభాకాంక్షలు తెలియజేశారు. శాంతి, సామ రస్య వాతావరణంలో పండు గను జరుపుకోవాలని కోరారు.

## ముస్లిం సోదరులకు కౌన్సిలర్ మురళి సాగర్ ఆత్మీయ పలకరింపు



వనపర్తి బ్యూరో మార్చి 21 జనంసాక్షి
రంజాన్ పండుగ,పర్వదినాన్ని పురస్కరించుకొని,ప్రార్థనలు చేసిన ముస్లిం సోదరులను 19వ వార్డ్ కౌన్సిలర్ సూగూర్ మురళి సాగర్ ఆత్మీయంగా పలకరించారు. రంజాన్ మాసంలో ముస్లిం సోదరులు భక్తిశ్రద్ధలతో ఉపవాస దీక్షను కొనసాగిస్తూ, నేడు నెలవంకను చూడడంతో ప్రార్థనలు చేసి దీక్ష విరమణ చేస్తారు.అందులో భాగంగా శనివారం నాడు వనపర్తి పట్టణ కేంద్రంలోని హైదరాబాద్ రోడ్డు సమీపంలో గల దర్గా లో భక్తిశ్రద్ధలతో ప్రార్థనలను నిర్వహించిన, ముస్లిం సోదరులకు,19వ వార్డ్ కౌన్సిలర్ సూగూరు మురళి సాగర్ ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు. ప్రార్థన స్థలి లో చిన్నారులతో సరదాగా గడిపారు. టిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# కూచాది వెంకటేశ్వర స్వామి దర్శించుకున్న మెదక్ ఎమ్మెల్యే

మెదక్, మార్చి 21 (జనం సాక్షి):
మెదక్ జిల్లా హవేలీ ఘనపూర్ మండలం కూచనపల్లి గ్రామంలో ఉగాది బ్రహ్మోత్సవాల్లో భాగంగా శనివారం నాడు శ్రీ శ్రీ కూచాద్రి వెంకటేశ్వరా స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేసిన మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు వెంకటేశ్వర ఆలయ దర్శనానికి వచ్చిన మైనంపల్లి రోహిత్ రావుకు ప్రధాన అర్చకులు గోపాలరావు పంతులు మరియు ఆలయ ఈవో వెంకటగిరి శ్రీనివాస్ స్వాగతం పలికారు తీర్థ ప్రసాదాలు అందజేశారు మైనంపల్లి రోహిత్ రావ్ స్వామివారిని దర్శించుకుని శ్రీ వెంకటేశ్వర స్వామి ఆశీస్సులతో నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి పథకంలో తీసుకెళ్తానని మెదక్ నియోజకవర్గ ప్రజలు స్వామివారి ఆశీస్సులతో ఆయురారోగ్యాలతో ఉండాలని



ఆలయా అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని అన్నారు అనంతరం శ్రీ రేణుక ఎల్లమ్మ దేవిని దర్శించుకున్నారు ప్రత్యేక పూజలు చేశారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు గ్రామ సర్పంచ్ లింగాల భూదేవి పద్మారావు ఉప సర్పంచ్ రేఖ మయ్య వాడు వాడు నెంబర్లు కాంగ్రెస్ నాయకులుశేరి మహేందర్ రెడ్డి బాలకృష్ణ రావు మెదక్ మున్సిపల్ చైర్మన్ కానూరు రాధిక భూపతి రాజ్ వైస్ చైర్మన్ దొంతి నరేష్ గౌడ్ కాంగ్రెస్ పార్టీ జిల్లా యూత్ అధ్యక్షుడు



పరశురామ్ గౌడ్ సర్పంచ్ ల ఫోరం మండల అధ్యక్షుడు శ్వేత కిరణ్ గౌడ్ కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి వినోద్ కుమార్ లింగాల సంతోష్ ఈర్ల లక్ష్మీనారాయణ చిరురి రాంరెడ్డి ఈర్ల రమేష్ దమ్ము వెంకటేశం గౌడ్ వీరప్ప గారి వెంకా గౌడ్ సాతలి శ్రీనివాస్ ఆకుల యాదగిరి నాగ మల్లయ్య మాజీ ఎంపీటీసీ మద్దెల ప్రభుదాస్ గ్రామస్తులు తదితరులు వివిధగ్రామాల సర్పంచులు కాంగ్రెస్ కార్యకర్తలు భారీ ఎత్తున పాల్గొన్నారు.

# 6 గ్యారంటీల అమలుకై ఛలో అసెంబ్లీ ముట్టడి

## బీజేపీ మండల అధ్యక్షులు వడ్లకొండ సంజీవులు గౌడ్

చేర్యాల (జనంసాక్షి) మార్చి 21 : రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా ఈ నెల 23న నిర్వహించనున్న చలో అసెంబ్లీ ముట్టడి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని భారతీయ జనతా పార్టీ పిలుపునిచ్చినట్లు బిజెపి మండల పార్టీ అధ్యక్షులు వడ్లకొండ సంజీవులు గౌడ్ తెలిపారు. మండల కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన 6 గ్యారంటీ ల హామీలను అమలు చేయడంలో పూర్తిగా ప్రభుత్వం విఫలమైందని, ప్రజలను మోసం చేస్తోందని విమర్శించారు. రైతులకు పూర్తి స్థాయి రుణమాఫీ, యువతకు నిరుద్యోగ భృతి ఉద్యోగావకాశాలు, మహిళలకు భద్రత



సంక్షేమ పథకాలు వంటి అనేక హామీలను ప్రకటించినప్పటికీ, వాటిని అమలు చేయడంలో ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరిని ప్రదర్శిస్తోందని అన్నారు. అదేవిధంగా ఎన్నికల సమయంలో ప్రకటించిన ఆరు గ్యారంటీల అమలలో నిర్లక్ష్యం వహిస్తుందన్నారు. రైతు భరోసా డబ్బులను ఇప్పటి వరకు విడుదల చేయకుండా ఎగ్గొట్టిందని తీవ్రంగా విమర్శించారు. వెంటనే రైతుల ఖాతాల్లో ఇట్టి పెండింగ్ రూపాయలు 18,000 జమ చేయాలని డిమాండ్ చేశారు.

యువతకు, అమ్మాయిలకు స్కూటీలు ఇస్తామని, పెళ్లయిన అమ్మాయిలకు కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ ద్వారా తులం బంగారం ఇస్తామని హామీ ఇచ్చినా వాటిని అమలు చేయకపోవడం దురదృష్టకరమని అన్నారు. ఈ హామీలను నిలబెట్టుకోలేకపోయినచో ఈ ప్రభుత్వానికి నిరసనగా ధర్నా ఆందోళన కార్యక్రమాలను చేపడుతామని స్పష్టం చేశారు. ప్రజల హక్కులను కాపాడటానికి, ప్రభుత్వం వెంటనే తన వైఖరిని మార్చుకునేలా ఒత్తిడి తేవడానికే ఛలో అసెంబ్లీ ముట్టడి కార్యక్రమాన్ని చేపడుతున్నామని తెలిపారు. ఈ కార్యక్రమానికి బిజెపి శ్రేణులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు.

# గంగాధర్, నరేందర్ రెడ్డిలకు ఘన సన్మానం

సన్మానంశివ్వంపేట మార్చి 21 జనంసాక్షి : కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధిగా ఎన్నికైన బండారి గంగాధర్ అలాగే జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడిగా ఎంపికైన మాజీ ఎంపీపీ నరేందర్ రెడ్డిలకు శనివారం నర్సాపూర్ నియోజకవర్గంలోని వివిధ మండలాల, గ్రామాలకు చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు గంగాధర్‌ను నరేందర్ రెడ్డిలను శాలువాలతో ఘనంగా సన్మానించి, ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేశారు.

సన్మానం చేసి శుభాకాంక్షలు తెలిపిన వారిలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్పర్సన్ చిలుముల సుహాసిని రెడ్డి, శివ్వంపేట మండల పార్టీ అధ్యక్షులు కొడకంచి సుదర్శన్ గౌడ్ ఉన్నారు. ఈ సందర్భంగా గంగాధర్ నరేందర్ రెడ్డి లు మాట్లాడుతూ మాపై బాధ్యతలు మరింత పెరిగాయని, కాంగ్రెస్ పార్టీ నీ క్షేత్రస్థాయిలో బలోపేతం కావడానికి మా వంతు సహాయ సహకారాలు అందజేస్తామన్నారు. మేము చేసిన సేవలను



గుర్తించిన అధిష్టానవర్గం జిల్లా స్థాయిలో కీలకమైన పదవులను కట్టబెట్టిందని, కాంగ్రెస్ పార్టీ అభ్యున్నతికి కట్టుబడి మరింత బాధ్యతగా, శక్తివంతంగా పనిచేస్తామన్నారు. అధిష్టానవర్గం ఆశీస్సులు మాపై ఎప్పటికీ ఉండాలని కోరుకుంటూ టిపిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర సీనియర్ నాయకులు మైనంపల్లి హనుమంతరావు లకు వారు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు శ్రీశైలం యాదవ్, రాధాకృష్ణ, మన్నె శ్రీనివాస్, మాలోత్ లక్ష్మణ్, మాజీ సర్పంచ్ ఆకుల నర్సింలు, సురేందర్ గౌడ్, మన్నె వెంకటేష్, ఆంజనేయులు గౌడ్, ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు.

# కోహెడ మండల సర్పంచుల ఫోరం అధ్యక్షులుగా కరివేద చంద్రా రెడ్డి



కోహెడ మార్చి 21 (జనంసాక్షి):
కోహెడ మండల సర్పంచుల ఫోరం అధ్యక్షులుగా ధర్మసాగర్ పల్లి గ్రామ సర్పంచ్ కరివేద చంద్రా రెడ్డిని అన్ని గ్రామాల సర్పంచ్ లు కలిసి ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండలం లోని వెంకటేశ్వపల్లి గ్రామశివారులోని వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యలయంలో మండలంలోని అన్ని గ్రామాల సర్పంచులు సమావేశమై మండల సర్పంచుల ఫోరం కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షులుగా బానోతు లింగం నాయక్ బస్వాపూర్ గ్రామ సర్పంచ్, బండారి లక్ష్మీ బాలరాజు కూరెళ్ల గ్రామ సర్పంచ్, ప్రధాన కార్యదర్శిగా పోలు శ్రీనివాస్ శ్రీరాములపల్లి సర్పంచ్,కార్యదర్శి గా అట్ల శ్రీనివాస్ సముద్రాల సర్పంచ్ , అలాగే గౌరవ అధ్యక్షురా లు గా కోహెడ సర్పంచ్ బందెల సుజాత – బాలకిషన్ ను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన మండల ఫోరం ను కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మంద ధర్మయ్య, మార్కెట్ కమిటీ చైర్మన్ బోయిని నిర్మల – జయరాజు, వైస్ చైర్మన్ భీమ్ రెడ్డి తిరుపతి రెడ్డి, డైరెక్టర్ లు శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ప్రతి సర్పంచ్ వారి వారి గ్రామాభివృద్ధికి కృషి చేయాలని వారు కోరారు.

# ఘనంగా లక్ష్మీ నరసింహా స్వామి రథోత్సవం

## గ్రామ సర్పంచ్ నాయిని వెంకట్ గౌడ్ (గజిని) ఉప సర్పంచ్ చలం నర్సింలు



కొల్చారం, మార్చి 21, (జనం సాక్షి):
కొల్చారం మండలంలోని అప్పాజీ పల్లి గ్రామంలో శ్రీలక్ష్మి నరసింహాస్వామి రథోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ప్రతి సంవత్సరం ఉగాది పండుగను పురస్కరించుకొని రంగురంగుల పూలతో రథాన్ని అలంకరించి శ్రీ లక్ష్మీనరసింహాస్వామి కి మూడవరోజు పురవీధుల గుండా డప్పు చప్పుల మధ్య రథోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ వెంకట్ గౌడ్ (గజిని) ఉప సర్పంచ్ చలం నర్సింలు వార్డు మెంబర్లు గ్రామ పెద్దలు పెద్ద ఎత్తున గ్రామస్తులు పాల్గొన్నారు.

# 3 ట్రాక్టర్లు, జెసిబి స్వాధీనం

తూప్రాన్ మార్చి 21 ( జనం సాక్షి):
ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న మూడు ట్రాక్టర్లను ఒక జెసిబిని స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై గంగరాజు తెలిపారు. తూప్రాన్ మండల పరిధిలోని కిష్టాపూర్ గౌడిగూడెం శివార్లలో అక్రమంగా ఇసుక రవాణా జరుగుతున్నట్లు వచ్చిన విశ్వసనీయ సమాచారం మేరకు పోలీస్ సిబ్బంది దాడులు చేయగా కిష్టాపూర్ శివార్లలో 2 ట్రాక్టర్లు గౌడిగూడెం శివార్లలో 1 ట్రాక్టర్, 1 జేసీబీ అక్రమంగా ఇసుక రవాణా చేస్తూ పట్టుకున్నట్లు తెలిపారు. ఒక ఇసుక డంపు కూడా గుర్తించబడగా, దానిపై రెవెన్యూ అధికారులు సీజ్ చేసినట్లు తెలిపారు. పట్టుబడిన వాహనాలను పోలీస్ స్టేషన్‌కు తరలించి, సంబంధిత వ్యక్తులపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. అక్రమ ఇసుక రవాణాపై కఠిన చర్యలు కొనసాగుతాయని, ప్రజలు ఇటువంటి అక్రమ కార్యకలాపాలపై సమాచారం ఇవ్వాలని ప్రజలను కోరారు.





## చాకరిమెట్లలో భక్తజనం ప్రత్యేక పూజలు

### అన్నదానం కోసం రూ.51 వేల చెక్కు అందజేత

శివ్వంపేట మార్చి 21 జనంసాక్షి : ఉమ్మడి మెదక్ జిల్లాలోనే ప్రముఖ దివ్య క్షేత్రంగా వెలుగొందుతున్న శివ్వంపేట మండలం చిన్నగొట్టిముక్ల గ్రామ శివారులోని స్వయంభూ చాకరిమెట్ల సహకార ఆంజనేయస్వామి దేవాలయానికి వివిధ ప్రాంతాలతో పాటు జంట నగరాల నుంచి శనివారం భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి ఆలయంలో ఆంజనేయ స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు స్వామి వారికీ పంచామృతాభిషేకాలు, చందన, ఆకుపూజలు చేపట్టారు. ఆ తర్వాత సత్యనారాయణ స్వామి మండపంలో భక్తులు, దంపతుల వారీగా సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతాలు చేసుకున్నారు. రామాలయంలో కూడా సీత సమేత రామచంద్ర మూర్తిని దర్శించుకొని ఆలయం లో ప్రత్యేక పూజలు చేపట్టారు. అదేవిధంగా సంగారెడ్డి జిల్లా రామచంద్రాపూర్ చెందిన నందాల నర్సింలు వారి తండ్రి నంద్యాల మణికంఠ జ్ఞాపకార్ధంగా చాకరి మెట్లలో నిత్య అన్నదానం కోసం రూ. 51,116 లను దేవస్థానం ఫౌండర్ చైర్మన్ ఆంజనేయ శర్మకు అందజేశారు. ప్రధాన అర్చకులు శాస్త్రుల దేవదత్తుశర్మ, పూజారులు, భక్తులు ఉన్నారు.

## మృతుని కుటుంబానికి కౌన్సిలర్ మురళి సాగర్ ఆర్థికసాయం



వనపర్తి బ్యూరో మార్చ్ 21 జనం సాక్షి
వనపర్తి పట్టణంలోని 19వ వార్డుకు చెందిన బిఆర్ఎస్ కార్యకర్త జగదీష్ ప్రమాదవశాత్తు నల్ల చెరువులో పడి మృతి చెందారు.విషయం తెలుసుకున్న స్థానిక కౌన్సిలర్ సూగూరు మురళి సాగర్, కుటుంబ సభ్యులకు ఐదు వేల ఆర్థిక సహాయాన్ని అందించి మనోధైర్యం కల్పించారు.దగ్గరుండి దహన సంస్కారాలు చేయించారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ నాయకులు సాకలి సత్యం సూగురు రాజు సాగర్ , నరసింహ,, నరేందర్, రవి, అక్రూ దిన్,తదితరులు పాల్గొన్నారు.

## పెద్ద శంకరంపేట్‌లో విద్యుత్ అంతరాయం

పెద్ద శంకరంపేట : మార్చ్ 21 ( జనం సాక్షి)
పెద్ద శంకరంపేట్ టౌన్ ఫీడర్ ఎక్స్టెన్షన్ పనుల నేపథ్యంలో ఈ నెల 22న విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడనుంది. 33/11 కెవి శంకరంపేట సబ్‌స్టేషన్ పరిధిలోని 11 కెవి ఫీడర్లలో చెట్ల కొమ్మల తొలగింపు పనులు చేపట్టనున్నట్లు అధికారులు తెలిపారు.ఈ మేరకు ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు లైన్ క్లియరెన్స్ (రాజ) తీసుకుని విద్యుత్ సరఫరాను నిలిపివేయనున్నట్లు పేర్కొన్నారు. ఈ పనులు సమ్మర్ యాక్షన్ ప్లాన్‌లో భాగంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు.కావున సంబంధిత గ్రామాల ప్రజలు సహకరించాలని రాజు కోరారు.

## నేడు మండలంలో విద్యుత్ అంతరాయం

మల్దకల్ మార్చి 21(జనంసాక్షి) జోగులాంబ గద్వాల జిల్లా విద్యుత్ శాఖ నిరంతరాయ, నాణ్యమైన విద్యుత్ సరఫరాలో భాగంగా ఆదివారం మధ్యాహ్నం 3:00 నుండి సాయంత్రం 6:00 గంటల వరకు 132 కె.వి ఎస్ఎస్ గద్వాల్ సబ్ స్టేషన్ నుండి వెళ్ళు, 33 కెవి బిజ్వారం ఫీడర్‌లో మర మ్మత్తు, చెట్ల కొమ్మలు తగిలి విద్యుత్ అంత రాయం కలిగించే వాటిని తొలగించడపనులు చేపట్టడం జరుగుతుందని విద్యుత్తు ఏడిఈ గోవిందు, ఏఈ రాజేష్ తెలిపారు.మల్దకల్ మండలంలోని 33/11 కె.వి బూడిదపాడు 33/11 కె.వి బిజ్వారం,గద్వాల్ మండలంలోని 33/11 కె.వి కాకులారం సబ్ స్టేషను మెయింటైనన్స్ చేయటం జరుగుతుందని వారు తెలిపారు. గ్రామాలకు మధ్యాహ్నం 03:00 నుండి సాయంత్రం 06:00 వరకు విద్యుత్ అంత రాయం ఉంటుందని, కావున విద్యుత్ వినియో గదారులు, రైతులు రైతుసంఘాలు ఈ విషయాన్ని గమనించి విద్యుత్ శాఖ వారితో సహకరించగలరని వారు కోరారు.

# రంజాన్ మాసం క్రమశిక్షణ వైపు నడిపిస్తోంది

### జకినాలపల్లి సర్పంచ్ కదిరే శేఖర్ యాదవ్

ఉర్కొండ మార్చి 21, (జనం సాక్షి)
పవిత్ర రంజాన్ మాసం ఆధ్యాత్మికత, సహనం, దాతృత్వానికి ప్రతీకగా నిలుస్తున్న తరుణంలో రంజాన్ మాసం మనిషిని మంచితనం, క్రమశిక్షణ, పరస్పర గౌరవం వైపు నడిపించే పవిత్ర కాలమనీ జకినాలపల్లి సర్పంచ్ శేఖర్ యాదవ్ తెలిపారు. నెల రోజులుగా ముస్లిం సోదర సోదరీమణులు కఠిన ఉపవాస దీక్షలు చేసిఆకాశంలో నెలవంక దర్శనంతో రేపు దేశవ్యాప్తంగా రంజాన్ పండుగ జరుపుకోవడం ఎంతో విశేషమని శుభాకాంక్షలు తెలిపారు. రోజంతా ఉపవాసం ఉండి సాయంత్రం ఒకేచోట చేరి ఇఫ్తార్ చేసుకోవడం ద్వారా మనుషుల మధ్య ప్రేమాభిమానాలు మరింత బలపడతాయన్నారు. మత భేదాలు లేకుండా అందరూ కలిసిమెలిసి జీవించడమే సమాజానికి అసలైన బలం అని ఆయన తెలిపారు. రంజాన్ ఉపవాసం మనకు పేదల కష్టాలను గుర్తుచేసి దాతృత్వం, సేవాభావం పెంచుతుందని వివరించారు. స్నేహపూర్వక వాతావరణంలో ఐక్యత, సౌభ్రాతృత్వానికి ప్రతీకగా నిలిచే రంజాన్ పర్వదినం అందరి ఇళ్లలో గొప్పగా జరుపుకోవాలని శేఖర్ యాదవ్ ఆకాంక్షించారు..సందర్భంగా ఊరుకొండ పేట సర్పంచ్ అబ్దుల్ రషీద్ ను మజీద్ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించడం జరిగింది.



హజ్ యాత్రకు వెళ్తున్న మాజీ ఉపసర్పంచ్ మొహమ్మద్ నజీర్ కుమారుడు బాబర్ను ఈ సందర్భంగా ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో మజీద్ కమిటీ అధ్యక్షులు మహమ్మద్ నజీర్, ఉప సర్పంచ్ రాజశేఖర్, పంచాయతీ సెక్రెటరీ ముస్తఫా,మజీద్ కమిటీ సభ్యులు, వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## గరికపాటి వాక్యాల్ని ఖండిస్తున్నాం : డాక్టర్. ప్రేమ్ కుమార్

గద్వాల టౌన్ మార్చి 21 జనంసాక్షి
గరిక పాటి వాక్యాల్ని ఖండిస్తున్నాం డాక్టర్. ప్రేమ్ కుమార్.గరిక పాటి పేద విద్యార్థుల మధ్యాహ్న భోజనాన్ని ఎగతాళీ చేస్తూ విద్యార్థులకు భోజనం అవసరం లేదని యూనిఫాం ఇవ్వోదని చెప్పడం పేద విద్యార్థుల కడుపు కొట్టడమే అని సామాజిక విప్లవ కారుడు డాక్టర్ ప్రేమ్ కుమార్ అన్నారు.ఎంతో మంది నిరుపేదలు ఒక పూట తినే ఆహారంపై విష పూరిత వాక్యాలు చేసిన గరికిపాటి రెండు తెలుగు రాష్ట్రాల్లో ప్రజలకు క్షమాపణ చెప్పాలని డాక్టర్ ప్రేమ్ కుమార్ డిమాండ్ చేశారు.గరికిపాటి వాక్యాలపై స్థానిక ఎర్రవల్లి చౌరస్తా లో డాక్టర్ ప్రేమ్ కుమార్ మాట్లాడుతూ పేద మధ్య తరగతి ప్రజలు కట్టే పన్ను ద్వారానే ఆ ఆహారం వారికి చేరుతుందని వాళ్ళ కష్టార్జితం,వల్ల తల్లిదండ్రుల కష్టార్జితం నుంచి వచ్చిన డబ్బునుండి వారు కట్టే పన్ను నుండి వారికి మధ్యహంబోజన పథకం అమలు అవుతుందని మన దేశంలో విద్యార్థులు న్యూట్రీషన్లు లోపం,రక్తహీనతతో బాధ పడుతున్నారని వయసుకు తగ్గ ఎత్తు పెరగడం లేదని అలాంటివి దృష్టి లో పెట్టుకొని ప్రభుత్వం ప్రవేశ పెట్టిన మధ్యాహ్న భోజన పథకం పై విషం చిమ్మడం ఆపేయాలని డాక్టర్ ప్రేమ్ కుమార్ అన్నారు.ఈ మధ్యాహ్నభోజన పథకంకి ఖర్చుపెట్టే సొమ్ము ప్రభుత్వం డబ్బు కాదని ఎమ్మెల్యే, ఎంపీల



డబ్బు అసలే కాదని గరికిపాటి గుర్తుంచుకోవాలని మధ్యాహ్నభోజన పథకంపై చేసిన వ్యాఖ్యలు వెంటనే వెనక్కి తీసుకుని క్షమాపణ చెప్పాలని సామాజిక విప్లవ కారుడు డాక్టర్ ప్రేమ్ కుమార్ ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు.

# సీఎంఆర్ఎఫ్ చెక్కుల అందజేత

### నాగుల గారి మల్లేశం గౌడ్

కొల్చారం, మార్చి 21, (జనం సాక్షి):
నర్సాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఆవుల రాజు రెడ్డి సహకారంతో రాష్ట్రంలో జిల్లాలో కొల్చారం మండలంలో అత్యధిక చెక్కులు పంపిణీ చేసే నేతగా నర్సాపూర్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి ఆవుల రాజిరెడ్డి ముందు వరుసలో ఉండడం మనకెంతో గర్వకారణం అని కొల్చారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాగుల గారి మల్లేశం గౌడ్ అన్నారు. కొల్చారం మండలానికి 10 లక్షల 50 వేల రూపాయల సీఎంఆర్ఎఫ్ చెక్కులను ఆవుల రాజిరెడ్డి చేతులమీదుగా సోమవారం రోజున నర్సాపూర్ పట్టణంలోని సాయి కృష్ణ గార్డెన్ నందు పంపిణీ చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు.

# రైతు మహోత్సవం కార్యక్రమం

### మండల వ్యవసాయ అధికారి శ్వేత కుమారి

కొల్చారం, మార్చి 21, (జనం సాక్షి):
సిద్దిపేట జిల్లాలోని నర్మెట్ట గ్రామంలో జరిగే రైతు మహోత్సవం కార్యక్రమం కొల్చారం మండలంలోని అన్ని గ్రామాల రైతులు రైతు మహోత్సవం కార్యక్రమం లో పాల్గొనాలని మండల వ్యవసాయ అధికారి శ్వేతకుమారి తెలిపారు.

ఉదయం 10 గంటలకు ఆర్టీసీ బస్సు కొల్చారం రంగంపేట్ పోతంశెట్టిపల్లి మీదుగాఆర్టీసీ బస్సు వెళ్ళును. రైతులందరూ నరిమెట్టలో జరిగే రైతు మహోత్సవం కార్యక్రమం లో పాల్గొనాలని మండల వ్యవసాయ అధికారి శ్వేతకుమారి తెలిపారు.

## నేడు శివయోగి శివచార్య మహాస్వామి జన్మదిన వేడుకలు

### భారీగా తరలిరండి

### వీరశైవ లింగాయత్ సమాజ్ సంగారెడ్డి నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి శివకుమార్





సంగారెడ్డి, మార్చి 21 (జనం సాక్షి) శ్రీ శ్రీ శ్రీ 108 శివయోగి శివచార్య మహాస్వామి జన్మదిన వేడుకలకు భక్తులు భారీగా తరలిరావాలని వీరశైవ లింగాయత్ సమాజం సంగారెడ్డి నియోజకవర్గం ప్రధాన కార్యదర్శి పట్లోళ్ల శివకుమార్ పిలుపునిచ్చారు. శనివారం శ్రీ కోటి బిల్వ లింగేశ్వర ఆశ్రమంలో శివకుమార్ మాట్లాడుతూ...ఈ నెల 22 ఆదివారం సాయంత్రం 4 గంటలకు సంగారెడ్డి జిల్లా సదశివపేట మండలంలోని తంగేడుపల్లి గ్రామ శివారులో కొలువైన శ్రీ కోటి బిల్వ లింగేశ్వర మఠం శ్రీశ్రీ గురుగంగాధర మహాస్వామి ఆశ్రమంలో ష" బ్ర"108 శ్రీశ్రీ శ్రీ శివయోగి శివచార్య మహాస్వామి 31 వ జన్మదినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించడానికి భక్తులు అన్ని ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. భగవత్ స్వరూపుడైన అప్ప గారి జన్మదిన వేడుకలకు కర్ణాటక, మహారాష్ట్ర భక్తులే కాకుండా తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో హాజరుకానునందున ఆశ్రమంలో అన్ని ఏర్పాట్లు చేయడం జరిగిందని తెలిపారు. శ్రీశ్రీశ్రీ శివయోగి శివాచార్య మహాస్వామి జన్మదిన వేడుకలకు హాజరై పూజ్య అప్ప ఆశీస్సులు పొంది తీర్థ ప్రసాదాలు స్వీకరించగలరని కోరారు.

# ఘనంగా రంజాన్ వేడుకలు





## రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకొని ఈద్గాలో ప్రత్యేక ప్రార్థనలు

### ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలియజేసిన ఎస్పీ పరితోష్ పంకజ్

సంగారెడ్డి టౌన్ మార్చ్ 21 (జనం సాక్షి) : .. రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకొని సంగారెడ్డి . ఈద్గా వద్ద ముస్లిం సోదరులు ప్రత్యేక ప్రార్థనలు శనివారం నిర్వహించారు. ఎలాంటి అసౌకర్యం కలగకుండా ప్రత్యేక బందోబస్త్ ఏర్పాట్లను చేసినట్లు ఎస్పీ వివరించారు. ఈ సందర్భంగా ముస్లిం సోదరులకు రంజాన్ పర్వదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రజలు కుల మతాలకు అతీతంగా సుఖ:సంతోషాలతో, శాంతియుత వాతావరణంలో పండుగను జరుపుకోవాలని ఆకాంక్షించారు. ఈ సంగారెడ్డి ఈద్గా వద్ద బందోబస్తులో సంగారెడ్డి డియస్పీ సత్తయ్య గౌడ్, టౌన్ ఇన్స్పెక్టర్ రాము నాయుడు, రూరల్ ఇన్స్ స్పెక్టర్ క్రాంతి కుమార్, విమెన్ పిఎస్ ఇన్స్పెక్టర్ మహేష్ గౌడ్, ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ రామకృష్ణ రెడ్డి, ఎస్ఐలు, క్విక్ రియాక్షన్ టీమ్స్ తదితరులు ఉన్నారు.


## రంజాన్ వేడుకల్లో కాంగ్రెస్ పార్టీ నాయకులు



జనం సాక్షి మార్చి 21నర్సాపూర్
నర్సాపూర్ పట్టణ పరిధిలో పవిత్రమైన రంజాన్ పండుగను పురస్కరించుకుని, నర్సాపూర్, పట్టణంలోని ఈద్గా మైదానంలో ముస్లిం సోదరులు నిర్వహించిన ప్రత్యేక నమాజ్ ప్రార్థన కార్యక్రమంలో మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్, నర్సాపూర్ నియోజకవర్గ ఇంచార్జి రాజి రెడ్డి పాల్గొని ముస్లిం సోదర, సోదరీమణులందరికీ రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు. శుక్రవారం ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ పవిత్ర మాసం మనుషుల మధ్య సౌహార్దం, సహనం, సేవాభావం, దాతృత్వం వంటి గొప్ప విలువలను పెంపొందించే పవిత్ర కాలమని ఆయన పేర్కొన్నారు. రంజాన్ నెలలో ముస్లిం సోదరులు ఆచరించే ఉపవాస దీక్షలు మనిషిలో ఆత్మ నియంత్రణను పెంపొందించడమే కాకుండా, సమాజంలో సమానత్వ భావనను బలపరుస్తాయని అన్నారు. పేదవారికి సహాయం చేయడం, పరస్పరం ప్రేమాభిమానాలు పెంచుకోవడం ద్వారా సమాజంలో ఐక్యత మరింత బలపడుతుందని ఆయన ఆకాంక్షించారు. ఈ పవిత్ర పండుగ ప్రతి ఇంటిలో ఆనందం, ఆరోగ్యం, శాంతి నింపాలని, ప్రజలందరికీ సుఖసంతోషాలు కలగాలని ప్రార్థించారు. ముస్లింల సంక్షేమం కోసం ప్రజా ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తుందని, వారి సంక్షేమం కోసం కట్టుబడి ఉందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నర్సాపూర్ మున్సిపాల్ చైర్మెన్ లక్ష్మి రాజు యాదవ్, మాజీ ఎంపీపీలు జ్యోతి సురేష్ నాయక్, లలిత,జిల్లా ఉపాధ్యక్షులు అశోక్, నర్సింగ్, నర్సాపూర్ మండల మల్లేష్, కౌన్సిలర్స్ ఆంజనేయులు గౌడ్, సుధీర్ గౌడ్, సర్పంచ్ ఉదయ్ కుమార్,మాజీ సర్పంచ్ వెంకటేష్, సుధీర్ కుమార్ గౌడ్, నర్సింలు, ఆంజనేయులు, నాయకులు,కార్యకర్తలు పాల్గొనారు.

## భక్తిశ్రద్ధలతో రంజాన్ పర్వదినం

### - పాల్గొన్న నందారం నరసింహ గౌడ్





అమీన్పూర్, మార్చి 21,(జనం సాక్షి)
బీరంగూడ అమీన్పూర్ డివిజన్ పరిధిలో శనివారం రంజాన్ పర్వదినాన్ని ముస్లిం సోదరులు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఉదయాన్నే చిన్న పెద్ద తేడా లేకుండా ఈదిగాలకు వెళ్లి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ముస్లింలు అత్యంత పవిత్రంగా నిర్వహించుకునే రంజాన్ పర్వదినం సందర్భంగా అమీన్పూర్, బీరంగూడ డివిజన్ల పరిధిలోని ముస్లిం సోదరులకు మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ నందారం నరసింహా గౌడ్ ఈద్గాల వద్ద కలుసుకొని రంజాన్ పర్వదిన శుభాకాంక్షలు తెలిపారు. ఆయనతోపాటు కొల్లూరి గోపాల్, ఇంద్రేశం జ్ఞానేశ్వర్, అశోక్, మాజీ ప్రజా ప్రతినిధులు, మైనారిటీ మత పెద్దలు పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతో రంజాన్ ప్రార్థనలు.

మిడ్జిల్. మార్చి 21:( జనం సాక్షి )
మండల కేంద్రంలో రంజాన్ పండుగ సందర్భంగా ఈద్గాలో ఈద్ -ఉల్- ఫితర్ నమాజ్ ప్రార్థనలు. ముస్లింలు భక్తిశ్రద్ధలతో చేశారు. ముస్లిం సహోదరులు. పవిత్ర మాసంగా నెల రోజులు నెల రోజులు ఉపవాసాలు ఉండి సోదరా భావంతో కలిసిమెలిసి జరుపుకొని పండుగని మత పెద్దలు భావిస్తారు. శనివారం గ్రామంలోని ముస్లిం సోదరులు దగ్గర భక్తిశ్రద్ధలతో మూకుమ్మడిగా కలిసి మెలిసి ప్రార్థన నిర్వహిస్తారు. అనంతరం గ్రామంలోని అందరికీ అలైబలైలు ఇచ్చుకుంటారు ప్రతి ఒక్కరూ స్నేహభావంతో కలిసి మెలిసి ఉండాలని భావించే ఏకైక పండుగ రంజాన్ పండుగ అని ముస్లింలు అంటారు.

## అందోల్‌లో ఘనంగా రంజాన్ వేడుకలు



జోగిపేట మార్చి21( జనం సాక్షి)
రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకొని అందోల్ మండలంలోని గ్రామ గ్రామాలలో పండుగ వేడుకలను ఘనంగా నిర్వహించుకున్నారు. ఉదయం నుండే మైనార్టీ సోదరులు నూతన వస్త్రాలు ధరించిఆయా ఈద్గా ల వద్ద ప్రత్యేక ప్రార్థనలు చేసి ఒకరికొకరు పండగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. కులమతాలకు అతీతంగా మైనార్టీ సోదరులు అలింగనం చేసుకుంటూ రంజాన్ శుభాకాంక్షలు తెలుపుకున్నారు.

## ఖిల్లాలో ఘనంగా రంజాన్ వేడుకలు

ఖిల్లా ఘనపురం, 21, మార్చ్,( జనం సాక్షి ):
ఖిల్లా ఘనపురం మండల కేంద్రం శనివారం రంజాన్ పవిత్ర మాసం చివరి పండుగ రోజు సందర్భంగా స్థానిక మైనార్టీ మత పెద్దలు, సోదరులు సోఫియా మసీదు నుండి ఈద్గా వరకు ప్రార్థనా యాత్ర నిర్వహించడం జరిగింది. అనంతరం ఈద్గా వద్ద ప్రత్యేక ప్రార్థనలు చేశారు ఒకరికి ఒకరు అలింగానం చేసుకొని శుభాకాంక్షలు తెలుపుకున్నారు. మహమ్మద్ ముజాహిద్, గౌస్, ఖదీర్, మండల నాయకులు ఆగారం ప్రకాష్ గారు, జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్ విజయకుమార్, నాగేష్, వికలాంగుల సంఘం అధ్యక్షులు గంజాయి రమేష్, శ్రీరాములు, అజీమ్ బాలరాజు, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## అన్ని మతాల సాంప్రదాయాలను గౌరవించాలి

### -పాఠశాల కరస్పాండెంట్ సామల బాలరాజు

ఉర్కొండ మార్చ్ 21,(జనం సాక్షి)
నాగర్ కర్నూల్ జిల్లా ఊరుకొండ మండల కేంద్రంలోని స్థానిక శ్రీ వేంకట బాల్ రామయ్య పాఠశాలలో ముందస్తు ముస్లిం సోదరులతో రంజాన్ వేడుకలు నిర్వహించారు. కార్యక్రమంలో పాల్గొన్న పాఠశాల చైర్మన్ తిరుపతయ్య భారతదేశం అన్ని మతాల సారం అని గుర్తు చేశారు. అలాగే లౌకిక వాదం మరింత ఉన్నతంగా విద్యార్థులు అలవర్చుకోవాలి .మత సామరస్యంగా మెలగాలని పాఠశాల గౌరవ కరస్పాండెంట్ సామల బాల్ రాజు తెలిపారు. పాఠశాల ప్రిన్సిపాల్ జార్జ్ జోసెఫ్, వైస్ ప్రిన్సిపాల్ రామ్ పెరుమాండ్ల మరియు హాబీబున్నిసా ,నజీయా, సలెహా బేగం, ఖాదర్ ఇతర ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.







## చలో అసెంబ్లీని జయప్రదం చేయండి

### జేపీసీ చైర్మన్ వకుళాభరణం నర్సయ్య పంతులు

చేర్యాల మార్చి 21 (జనంసాక్షి) : చేర్యాలను రెవెన్యూ డివిజన్‌గా ఏర్పాటు చేయాలని కోరుతూ ఈ నెల 26న అసెంబ్లీ ముట్టడిని జయప్రదం చేయాలని జాక్ చైర్మన్ వకుళా భరణం నర్సయ్య పంతులు విజ్ఞప్తి చేశారు. శనివారం చేర్యాల పట్టణంలోని వాసవి గార్డెన్‌లో జరిగిన సన్నాహక సమావేశం ముస్త్యాల నాగేశ్వర్ రావు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భం గా చైర్మన్ మాట్లా డుతూ.. అన్ని అర్హతలు కలిగిన చేర్యాల ప్రాంత ప్రజల చిరకాల కోరిక ఐన చేర్యాలను రెవెన్యూ డివిజన్ ఏర్పాటు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఏ మాత్రం ఆలస్యం చేయకుండా ప్రస్తుత బడ్జెట్ సమావేశాల్లో చేర్యాలను రెవెన్యూ డివిజన్‌గా ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 26న చలో అసెంబ్లీ ముట్టడి పిలుపునిచ్చారు. మున్సిపల్ చైర్మన్ ముస్త్యాల అరుణ బాల్ నర్సయ్య, వైస్ చైర్మన్ మేడిశెట్టి ఉమా శ్రీదర్, కౌన్సిలర్లు కమలపురం గీతాంజలి, నిమ్మ సుప్రజా రాజీవ్ రెడ్డి, బునాద్రి సురేష్, వీరబత్తిని సదానందం, ఏండి బబ్లూ, సర్పంచ్ లు గొర్రె శ్రీనివాస్, కాశెట్టి పాండు, ఉపేందర్ రెడ్డి పాల్గొన్నారు.

## ఈద్గాలో .. అల్లాహ్‌కు ప్రార్థించి



పాపన్నపేట, మార్చి 21 (జనంసాక్షి) :
పాపన్నపేట మండల వ్యాప్తంగా రంజాన్ వేడుకలు ఘనంగా జరిగాయి. శనివారం ఈద్గాల వద్ద ముస్లిం సోదరులు అల్లాహ్ కు ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ ప్రార్థనలో రంజాన్ మాస విశిష్టతను మత గురువు వివరించగా, అందరూ అలింగనం చేసుకుంటూ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. పాపన్నపేట లో ఎస్ఐ శ్రీనివాస్ గౌడ్ సిబ్బంది తో బందోబస్తు నిర్వహించారు.

## అంగరంగ వైభవంగా దుర్గమ్మ తల్లికి బోనాలు

చిన్న శంకరంపేట, మార్చి 21 : ఉగాది పర్వదినం సందర్భంగా మండల కేంద్రంలో మూడవరోజు గ్రామ దేవత అయిన దుర్గమ్మ తల్లికి భక్తులందరూ బోనాల భక్తిశ్రద్ధలతో అమ్మవారి సమర్పించుకున్నారు. ఉదయం నుండి భక్తులు అమ్మవారిని దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. చిన్నారులతో సాంస్కృతిక కార్యక్రమాలు చేపట్టారు, సర్పంచ్ కంజర్ల చంద్రశేఖర్, పాలక వర్గం, ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా ఉత్సవాలు నిర్వహించారు.



## పీఎం మోదీ తోనే .. భారత్ సుభిక్షం

### మెదక్ ఎంపీ మాధవనేని రఘునందన్ రావు




పాపన్నపేట, మార్చి 21 (జనంసాక్షి) :
యుద్ధంతో ప్రపంచ దేశాలు ఇబ్బందులు ఎదుర్కొంటే ప్రధాని నరేంద్ర మోదీతో భారత్ సుభిక్షంగా ఉందని మెదక్ ఎంపీ మాధవనేని రఘునందన్ రావు వ్యాఖ్యానించారు. శనివారం మండల పరిధి లోని లక్ష్మినగర్‌లోని ఓ ఫంక్షన్ హాల్ లో ఆయన పండిత్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ ప్రశిక్షణ మహాభియన్ - 2026 కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేశారు. అనంతరం ఎంపీ విలేకరులతో మాట్లాడారు. పీఎం కుసుమ్ యోజన పథకంతో ప్రతీ ఇంటిపై సోలార్ పలకల ఏర్పాటుకు కేంద్ర ప్రభుత్వం రూ.78 వేల సబ్సిడీ ఇస్తుందన్నారు. సీఎం సొంత జిల్లా కొండారెడ్డి పల్లి గ్రామంలో 514 కుటుంబాలు దీనినే కొనసాగిస్తున్నాయని ఆయన గుర్తుచేశారు. నాయకులు గడ్డం శ్రీనివాస్,ఐర్ల రంజిత్ రెడ్డి,రాములు, సత్యనారాయణ, నందారెడ్డి,సుభాష్ గౌడ్,సుధాకర్,సంతోష్ చారి, సతీష్, మల్లిక,వీణ,తదితరులు పాల్గొన్నారు.

## రైతు మేళా ఉత్సవాలతో రైతులు ఆధునిక సాంకేతికతవైపు అడుగులు వేస్తారు

### వంగ రాజేశ్వర్ రెడ్డి

నంగునూరు, మార్చ్ 21, (జనం సాక్షి) : రైతు మేళ ఉత్సవాలు నిర్వహించడం వల్ల రైతులు ఆధునిక సాంకేతికతవైపు అడుగులు వేస్తారని వంగ రాజేశ్వర్ రెడ్డి అన్నారు. నంగునూరు మండలం నర్మెట్ట ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీలో రైతు మేళా ఉత్సవాలు ఘనంగా నిర్వహించబడుతున్నాయి. ఈ కార్యక్ర మానికి నాయకులు వంగ రాజేశ్వర్ రెడ్డి హాజరై రైతులను ఉత్సాహపరిచారు. కార్యక్ర మంలో భాగంగా వివిధ ప్రభుత్వ శాఖలు, ప్రైవేట్ సంస్థలు ఏర్పాటు చేసిన స్టాళ్లను వంగ రాజేశ్వర్ రెడ్డి టీం సభ్యులతో కలిసి సందర్శించి, రైతులకు అందుబాటులో ఉన్న ఆధునిక వ్యవసాయ పరికరాలు, సాంకేతిక పరిజ్ఞానం, పంటల పెంపకం విధానాలపై వివరాలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వంగ రాజేశ్వర్ రెడ్డి మాట్లాడారు. నర్మెట్ట ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీలో నిర్వహిస్తున్న రైతు మేళా ఎంతో ప్రయోజనకరమని, ఇలాంటి కార్యక్రమాలు రైతులకు నూతన సాంకేతికతను చేరువ చేయడంలో కీలక పాత్ర పోషిస్తాయని అన్నారు. అలాగే రైతులు ఇలాంటి మేళాలను వినియోగించుకొని నూతన పద్ధతులను నేర్చుకుని తమ దిగుబడులను పెంచుకోవాలని సూచించారు. ప్రభుత్వ శాఖలు, వ్యవసాయ నిపుణులు రైతులకు సమగ్ర సమాచారం అందించడం అభినందనీయం అని పేర్కొన్నారు.





## నేతివానిపల్లెలో మృత్యువాత పడుతున్న పశువులు

– అయిదు పశువులపై దాడి

మల్దకల్ మార్చి 21 (జనంసాక్షి)
మండలంలోని తివానిపల్లి గ్రామంలో గత నెల రోజులుగా గ్రామం లోని పంట పొలాల దగ్గర ఉన్న పశువులపై వరుసగా దాడులు జరుగుతున్నాయి. చిరుత పులి సంచరిస్తుందా లేక ఇతర ఏవైనా భారీ జంతువులు వీటిపై దాడి చేస్తున్నాయని తెలియని పరిస్థితి నెలకొందని ఆ గ్రామానికి చెందిన రైతులు తెలిపారు. సాయంత్రం అయిందంటే చాలు భయంతో పశువులని ఇంటి దగ్గరకు తీసుకెళుతున్నామని తెలియజేశారు. ఎప్పుడు ఎవరి పశువులపై దాడి జరుగు తుందో తెలియని పరిస్థితి నెలకొంది అన్నారు. అయినప్పటికీ శనివారం మరోసారి ఓ లేగ దూడపై దాడి జరగడం గాయప డడంతో ప్రజలు ఆందోళన చెందుతున్నారు. అటవీ శాఖ అధికా రులు చిరుత పులి, హైనా కోణాలలో పూర్తిస్థాయిలో దర్యాప్తు చేయా లని గ్రామస్తులు కోరుతున్నారు. సంబంధిత అధికారులు వెంటనే స్పందించి పశువులను కాపాడాలని రైతులు కోరారు.

## కాంగ్రెస్ ప్రభుత్వ కృషి ఫలితమే నర్మేట ఆయిల్‌పామ్ ఫ్యాక్టరీ

### మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, మంత్రి పొన్నం ప్రభాకర్

నంగునూరు, మార్చ్ 21 (జనం సాక్షి)
కాంగ్రెస్ ప్రభుత్వం, సీఎం రేవంత్ రెడ్డి నిరంతర కృషి ఫలితమే నర్మేట ఆయిల్‌పామ్ ఫ్యాక్టరీ అని దేశంలోనే మొట్టమొదటిసారిగా 16 నెలల్లో రికార్డు స్థాయిలో ఫ్యాక్టరీ నిర్మాణం, అత్యాధునిక మలేషియా సాంకేతిక టెక్నాలజీ తో ఫ్యాక్టరీ పనులు పూర్తి చేయడం జరిగిందని రాష్ట్ర మంత్రులు, తుమ్మల నాగేశ్వరరావు పొన్నం ప్రభాకర్ అన్నారు. శనివారం రోజు మంత్రులు ఆదివారం జరిగే ,సభ ఏర్పాట్లను, భద్రత ఏర్పాట్లను హెలిప్యాడ్ స్థలాన్ని, పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేయడం జరిగింది. అనంతరం ఫ్యాక్టరీ ఆవరణలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వారు మాట్లాడుతూ ఆదివారంలో రోజు ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీని సీఎం రేవంత్ రెడ్డి ప్రారంభిస్తారు కాబట్టి ప్రతి ఒక్కరు ఈ కార్యక్రమంలో పాల్గొని సీఎం



పర్యటన విజయవంతం చేయాలని రైతులను కార్యకర్తలను కోరారు. ఎప్పటికైనా బిఆర్ఎస్ నాయకులు అబద్ధ ప్రచారాలు మానుకొని, రైతుల సంక్షేమానికి రాజకీయాలకతీతంగా సహకరించాలని అన్నారు. ఈ సమావేశంలో ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ, ఆయిల్ ఫెడ్ చైర్మన్ జంగా రాఘవరెడ్డి, సీడ్ కార్పొరేషన్ చైర్మన్ అన్వేష్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు పూజల హరికృష్ణ, గిరి కొండల్ రెడ్డి, ఆయిల్ ఫెడ్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## చెత్త తీయకుంటే కంపెనీ గేట్ల ముందే వేయిస్తా

జడ్చర్ల, మార్చి 21 (జనంసాక్షి):
మండల పరిధిలోని పోలేపల్లి సెజ్ పరిశ్రమల యాజమాన్యాల తీరుపై జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుద్ధ్ రెడ్డి తీవ్రస్థాయిలో విరుచుకు పడ్డారు. శనివారం జడ్చర్లలో ఆయన మీడియాతో మాట్లాడుతూ పోలేపల్లి సెజ్‌లోని సుప్రీం, యమనీల్, శిల్పా వంటి కంపెనీలు తమ వ్యర్థాలను నిబంధనలకు విరుద్ధంగా లెదర్ పార్క్, ఎస్సీ కార్పొరేషన్ భూముల్లో పారబోసి తగలబెడుతున్నాయని మండి పడ్డారు. ఈ కాలుష్యం వల్ల పోలేపల్లి, మాచరం గ్రామ ప్రజలు అనారోగ్యం పాలవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సదరు కంపెనీలకు 10 రోజుల గడువు ఇస్తున్నానని, ఆలోగా చెత్తను తొలగించకుంటే తానే స్వయంగా ట్రాక్టర్లతో ఆ వ్యర్థాలను సేకరించి కంపెనీ గేట్ల ముందే వేయిస్తానని, వాటిని అక్కడే తగులబెడతానని హెచ్చరించారు. ఎస్సీల అభివృద్ధి కోసం కేటాయించిన భూములను డస్ట్ బిన్లుగా మార్చడాన్ని సహించబోమని, ఈ విషయంపై కలెక్టర్, పొల్యూషన్ కంట్రోల్ బోర్డుకు ఫిర్యాదు చేస్తానని హెచ్చరించారు.

### జాతీయ గీతాన్ని అగౌరవపరిచిన ఎంఐఎం ఎమ్మెల్యేలపై చర్యలు తీసుకోవాలి: ఎమ్మెల్యే అనిరుద్ధ్ రెడ్డి

అసెంబ్లీ సమావేశాల ప్రారంభంలో అసెంబ్లీలో జాతీయ గీతం ఆలపిస్తున్న సమయంలో ఎంఐఎం ఎమ్మెల్యేలు బయటకు వెళ్లడంపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇది దేశాన్ని, జాతీయ గీతాన్ని అగౌరవపరచడమేనని అన్నారు.

